

సీలింగ్ భూమిలో రుద్ర కన్‌స్ట్రక్షన్‌కు మంజూరు చేసిన పర్మిషన్‌లో సెట్‌బ్యాకులు..

- నిజాంపేట్ సర్కిల్ సిఎంసి పరిధి బాచుపల్లి రుద్ర కన్‌స్ట్రక్షన్‌పై సంచలన ఆరోపణలు..
- ప్లాన్‌లో 6 మీటర్ల (20 ఫీట్లు) సెట్‌బ్యాకులు.. భౌతికంగా 100 శాతం కబ్జా..?
- 135, 136 సర్వే నెంబర్లు.. సీలింగ్ భూమిగా రికార్డుల్లో స్పష్టంగా నమోదై ఉంది..!
- 1,066.80 చ.మీ.(1274 గజాలు) 2 సెల్లార్ + జీ+5 నిర్మాణానికి అనుమతి..
- ప్లాన్ ఒకలా..! నిర్మాణం మరోలా..? అధికారుల తనిఖీలు పర్యవేక్షణ ఎక్కడ..?
- ఒకవేళ సీలింగ్ భూమి కాకపోతే..!రికార్డుల్లో 'అగ్రికల్చర్ సీలింగ్'గా నమోదు ఎలా..?
- హెచ్‌ఎండీఏ అనుమతుల వెనుక రెవెన్యూ క్లియరెన్స్(ఎన్‌వోసి) ఉందా..?

పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# ప్రభుత్వ సీలింగ్ భూమిలో..!
# 'రుద్ర' కన్‌స్ట్రక్షన్..?

- బాచుపల్లి 'రుద్ర' కన్‌స్ట్రక్షన్‌పై సంచలన నిజాలు బట్టబయలు..
- ఓవైపు నిబంధనలు ఉల్లంఘనతో సీజ్..! మరోవైపు సీలింగ్ భూమిగా రికార్డులు..?

నిబంధనలు ఉల్లంఘించి, సీలింగ్ భూమిలో బాచుపల్లి రుద్ర కన్‌స్ట్రక్షన్

- సంబంధిత స్థలం '22-ఎ'లో ఉన్నప్పటికీ హెచ్‌ఎండిఏ అనుమతులు ఎలా సాధ్యం..?
- బాచుపల్లి సర్వే నెం.135, 136 'అగ్రికల్చర్ సీలింగ్ భూమి'గా రెవెన్యూ రికార్డులు..!
- అదే భూమిలో రుద్ర కన్‌స్ట్రక్షన్స్‌కు హెచ్‌ఎండిఏ నుంచి టెక్నికల్ అప్రూవల్..!
- హెచ్‌ఎండిఏ నుండి సైట్ వెరిఫికేషన్ చేసిన అధికారి ఎవరు..? పరిశీలన లేదా..?




నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి పరిధిలోని రుద్ర కన్‌స్ట్రక్షన్‌లో నిబంధనల ఉల్లంఘనపై, ఇప్పటికే టౌన్‌ప్లానింగ్ సీల్‌వేసి పనులు నిలిపివేశారు.. ఈ ఆరోపణలు ఎదుర్కొంటున్న సంబంధిత రుద్ర కన్‌స్ట్రక్షన్ అక్రమ నిర్మాణంపై తాజాగా సంచలన నిజాలు వెలుగులోకి రావడం..! అనేక అనుమానాలకు తావిస్తోంది.. బాచుపల్లి సర్వే నెంబర్లు 135, 136 ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల్లో సీలింగ్ భూమిగా నమోదై '22-ఎ' జాబితాలో ఉండటం ఇప్పుడు సంచలన ప్రశ్నలను లేవనెత్తుతోంది.. ఒకవైపు రెవెన్యూ రికార్డుల్లో 'అగ్రికల్చర్ సీలింగ్' యాక్ట్:1976 పరిధిలో ఉన్నట్లు నమోదైన భూమి.. మరోవైపు అదే సర్వే నంబర్లలో రుద్ర కన్‌స్ట్రక్షన్స్‌కు భారీ అపార్ట్‌మెంట్ నిర్మాణానికి హెచ్‌ఎండీఏ అనుమతులు లభించడం తీవ్ర చర్చకు దారితీస్తోంది.. అనుమతుల కోసం సమర్పించిన ప్లాన్‌లో భవనం చుట్టూ 6 మీటర్ల సెట్‌బ్యాక్‌లు స్పష్టంగా చూపించినప్పటికీ..! భౌతికంగా ఆ సెట్‌బ్యాకుల స్థలాలు పూర్తిగా (100 శాతం) ఆక్రమణకు గురైనట్లు కళ్ళెదుటే సాక్షాత్కారిస్తోంది.. సీలింగ్ భూమి స్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే అనుమతి ఇచ్చారా..? ఏ ప్రాతిపదికన పర్మిషన్ మంజూరు చేశారు..? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.. ప్లాన్‌లో చూపిన నిబంధనలకు, నిర్మాణంలో వాస్తవ పరిణామాలకు, వ్యత్యాసాలపై సమగ్ర విచారణ జరపాలన్న డిమాండ్ వినిపిస్తోంది.. రెవెన్యూ రికార్డులు-- హెచ్‌ఎండీఏ అనుమతులు.. ప్రభుత్వ సీలింగ్ భూముల వ్యవహారంపై కీలక ప్రశ్నలు లేవనెత్తుతోంది.. సిఎంసి బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 15:

-5లో



# ఎవరి లాభాపేక్ష కోసం..?
# ఈ చర్యలు..?

దుండిగల్ సర్కిల్‌లో ఈ కూల్చివేతలు ఎవరిని ఉద్ధరించడానికి..?




- అక్రమ అంతస్తులు తరిగేది లేదు.. కూల్చివేతల్లో పారదర్శకత లేదు..
- బాధ్యత లేని చైన్‌మెన్‌లకు కూల్చివేతల ప్రక్రియ అప్పగింత..?
- ఆ బాధ్యతే ఉంటే ఈ అక్రమ కట్టడాలు ఎలా వెలుస్తాయి.. కనీస అవగాహన లేదా..?
- అధికారుల సమక్షంలోనే చర్యలు..? అయినా అక్రమ కట్టడాల్లో మార్పులేవి..?
- చర్యల్లో 'మెలకువలు'.. బాల్కానీలు ఎంచుకుని 'రంధ్రాలు'..?
- తీసుకున్న కూలీకి న్యాయం చేస్తున్నారు సరే..! ప్రజలకు భద్రతేది..?
- దుండిగల్ సర్కిల్ చర్యలపై సవాల్..! సక్రమమేనని నిరూపించగలరా..?

6&7 లో



# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి..
## ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-Vను కోరిన సీఎం రేవంత్

హైదరాబాద్ పెన్ పవర్: వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహించే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు తప్పకుండా రావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎను సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్‌లోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఆయనతో సీఎం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి

-8 లో

# ఆర్‌జికేలో యుజిడి సమస్యలపై..
## ప్రజలను కలిసిన వారాల వినోద్..

- ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ..
- 1 నుంచి 14 బ్లాకుల వరకు పర్యటించి స్థానికుల సమస్యల పరిశీలన..
- 292 డివిజన్ సాయిబాబా నగర్ ఆర్‌జికేలో 103 బ్లాక్‌లో డ్రైనేజీ సమస్య..
- శాశ్వత పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేస్తామని హామీ ఇచ్చారు..
- రాజ్‌కుమార్ ముదిరాజ్, తారా సింగ్, రాజు యాదవ్, బస్తీవాసులు పాల్గొన్నారు..

-8లో

# ప్రభుత్వ సీలింగ్ భూమిలో..! 'రుద్ర' కన్‌స్ట్రక్షన్..?



రుద్ర కన్‌స్ట్రక్షన్‌ను 2026 జూలై 28న, నిజాంపేట్ సర్కిల్ సిఎంసి 'సీజ్' చేసిన నాటి.. (ఫైల్‌ఫోటో)




## సర్వే నిర్వహించి చర్యలు చేపడుతాం: తహశీల్దార్..

బాచుపల్లి సర్వే నెం.135, 136 ప్రభుత్వ సీలింగ్ భూమిలో, హెచ్‌ఎండిఏ అనుమతులు పొందిన 'రుద్ర కన్‌స్ట్రక్షన్'కి సంబంధించిన అక్రమ నిర్మాణం విషయాన్ని, బాచుపల్లి మండలం తహశీల్దార్ వాణిరెడ్డితో ప్రస్తావించగా ఆమె స్పందించారు.. తమ మండల సర్వేయర్‌తో సర్వే నిర్వహించి, సీలింగ్ భూమిగా నిర్ధారణ అయితే చర్యలు చేపడతామని 'పెన్ పవర్' పవర్ ప్రతినిధితో తెలిపారు..

## స్కెచ్ ప్లాన్‌లో 6 మీటర్ల సెట్‌బ్యాక్‌లు ఆక్రమణ..

ఇదే రుద్ర ప్రాజెక్టుకు హెచ్‌ఎండీఏ అనుమతి ప్రక్రియలో సమర్పించినట్లు కనిపిస్తున్న సైట్ ప్లాన్‌లో భవనం చుట్టూ సుమారు 6 మీటర్లు (20 ఫీట్లు సెట్‌బ్యాకులు) ఖాళీ స్థలం చూపించారు. మ్యాప్‌లో భవనం నలువైపులా సెట్‌బ్యాక్ కొలతలు స్పష్టంగా చూపించినట్లు కనిపిస్తోంది. అంటే అనుమతి కోసం సమర్పించిన ప్లాన్‌లో భవనం చుట్టూ నిర్దేశిత ఖాళీ ప్రదేశాన్ని చూపించడం జరిగింది.. ప్రస్తుతం ఆ సెట్‌బ్యాకులు జీరో చేశారు.. ఆ జీరో సెట్‌బ్యాకులు ఐదంతస్తుల వరకు కొనసాగాయి.. ఇదంతా కళ్ళెదుటే కనిపించే యధార్థమే..! అయినప్పటికీ నిజాంపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, మొదట షోకాజ్ నోటీసులు, ఆ తర్వాత 2026 జూలై 28న అట్టహాసంగా సీజ్ చేశారు.. ఇదంతా చట్టప్రకారమే అయినప్పటికీ.. దాదాపు నెలన్నర (45 రోజులు) గడిచినా..! కూల్చివేతలు చేపట్టకుండా బిల్డర్‌కు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..

బాచుపల్లి రుద్ర కన్‌స్ట్రక్షన్‌కు చెందిన నిర్మాణం 100 శాతం నిబంధనలు ఉల్లంఘించినట్లు తేటతెల్లం అవుతోంది.. మరోవైపు తాజాగా అందిన సమాచారం మేరకు, సంబంధిత స్థలం, సర్వే నెంబర్ 135, 136 ప్రభుత్వ సీలింగ్ భూమిగా, రెవెన్యూ రికార్డుల్లో 22-ఎ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి.. ఇవే సర్వే నెంబర్‌ల లోనే, రుద్ర కన్‌స్ట్రక్షన్ హెచ్‌ఎండిఏ నుండి అనుమతులు పొందడంపై అనుమానాలను రేకెత్తిస్తుంది.. సాధారణంగానే హెచ్‌ఎండిఏ తప్పుడు అనుమతులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని ఆరోపణలు లేకపోలేదు.. ఒక్క కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే అనేకం ఉన్నట్లు నిదర్శనాలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు.. ఈ రుద్ర కన్‌స్ట్రక్షన్ అనుమతుల వెనుక రాజకీయ పలుకుబడి ఉందా..? సంబంధిత అధికారులే బరితెగించి సహకరించారా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి..

## రెవెన్యూ-హెచ్‌ఎండీఏ ఎవరి తప్పిదం..?

ఒకే సర్వే నెంబర్‌లకు సంబంధించి, ఒక పత్రంలో అగ్రికల్చర్ సీలింగ్ భూమిగా 1976 యాక్ట్ ప్రస్తావన ఉండగా..! అదే సర్వే నెంబర్లలోని ప్లాట్లకు ప్రైవేట్ సంస్థ పేరుతో నిర్మాణ అనుమతులు ఏ ప్రాతిపదికన మంజూరు చేశారన్న ప్రశ్నలు కలకలం రేపుతున్నాయి.. సీలింగ్ భూమి కాదని నిర్ధారించే రెవెన్యూ "ఎన్‌వోసి" ఉందా..? సీలింగ్ భూమి నుంచి, క్లియరెన్స్ అయిందా..? అయితే రికార్డుల్లో ప్రభుత్వ భూమి జాబితా '22-ఎ' లో ఎందుకు ఉంది..? హెచ్‌ఎండీఏకు రెవెన్యూ శాఖ నుంచి పొందిన "ఎన్‌వోసి" సమర్పించారా..? అనేక ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి..




-4 పేజీ తరువాయి

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్-58 పరిధి.. బాచుపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 135/పార్ట్, 136 విషయంలో భూమి హక్కులు, ప్రభుత్వ సీలింగ్ భూమి స్థితి, నిర్మాణ అనుమతులపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి.. ఒకవైపు రెవెన్యూ రికార్డుల్లో ఈ సర్వే నెంబర్‌లు "అగ్రికల్చర్ సీలింగ్"యాక్ట్: 1976 కింద 22-ఎ నిషేధిత జాబితాలో భూమి ఉన్నట్లు రికార్డులు చూపుతున్నాయి.. మరోవైపు అదే సర్వే నంబర్లలోని ప్లాట్ నెంబర్లు 34, 35, 71, 72కు రుద్ర కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఈ భారీ నిర్మాణానికి హెచ్‌ఎండిఏ అనుమతులు ఎలా లభించాయి..? అన్నదే ప్రశ్నార్థకంగా మారింది.. హెచ్‌ఎండీఏ పర్మిషన్ ప్రకారం బాచుపల్లి సర్వే నెం. 135/పార్ట్, 136 లోని ప్లాట్ నెం.34, 35, 71, 72లో మొత్తం 1,066.80 చదరపు మీటర్ల(1274 గజాల) స్థలంలో రెసిడెన్షియల్ (నివాస) భవన నిర్మాణానికి ప్రతిపాదన చేసినట్లు కనిపిస్తుంది. ఈ ప్రతిపాదన 'రుద్ర కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్.. ప్రతినిధి పల్లెంపాటి నవీన్ పేరుతో ఉన్నట్లు హెచ్‌ఎండీఏ అనుమతి పత్రంలో పేర్కొన్నారు.. ప్రతిపాదిత నిర్మాణం 2 సెల్లార్లు-ప్లస్ గ్రౌండ్- ప్లస్ 5 పై అంతస్తులుగా చూపించారు.. దరఖాస్తు నెంబర్: 009507/-BP/HMDA/1955/MED/2022 కాగా, దరఖాస్తు తేదీ 09-09-2022గా పత్రంలో ఉంది.. అయితే టెక్నికల్ అప్రూవల్ నెంబర్ అదే సంఖ్యతో 05-08-2025న జారీ అయినట్లు కనిపిస్తోంది..

## సర్వే నెం.135, 136 సీలింగ్ భూమిగా రికార్డులు..?

మరోవైపు బాచుపల్లి సర్వే నెం.135, 136తో పాటు పలు సర్వే నంబర్‌లు అగ్రికల్చర్ సీలింగ్ భూమిగా రెవెన్యూ రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేశారు.. సర్వే నెం.135లో 14-32, ఎకరాలుగా.. సర్వే నెం.136 లో 16-02 గా ఎకరాలు ఉన్నట్టు కనిపిస్తున్నాయి.. ముఖ్యంగా ఈ రెండు పత్రాలను కలిపి పరిశీలిస్తే హెచ్‌ఎండీఏ అనుమతి ఇచ్చే సమయానికి కూడా సర్వే నెం.135, 136 సీలింగ్ భూమిగా 22-ఎ నిషేధిత జాబితాలో ఉన్నట్టు రికార్డులే చెబుతున్నాయి.. అయినప్పటికీ హెచ్‌ఎండిఏ అనుమతుల మంజూరు ఎలా సాధ్యం..? సీలింగ్ చట్టం కింద ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదైన భూమిలో, ప్రైవేట్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడానికి రెవెన్యూ "ఎన్‌వోసి" తీసుకున్నారా..? రెవెన్యూ రికార్డులు, పరిగణలోకి తీసుకోకుండా, వక్రమార్గంలో పర్మిషన్ మంజూరైందా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి..

# పంచాయితీకి ఫుల్ స్టాప్ ఎప్పుడు

**వరంగల్ సెప్టెంబర్ 15, పెన్ పవర్:**
మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత కొండా సురేఖ సైలెంట్ గా ఏం లేదు. తన లాబింగ్ చేస్తూనే ఉంది. అలా చేయకపోతేనే ఆశ్చర్యం. పైగా కాంగ్రెస్ పార్టీ.. అందులో ఒక్కొక్కరు ఒక్కోశక్తి. పార్టీనాశనమైన పర్వాలేదు.. తమ సేఫ్ గా ఉంటే చాలు అనే క్యారెక్టర్లే ఎక్కువ. అలాంటప్పుడు ఇలా జరగకుంటే.. ఇంకెలా జరుగుతుంది..సురేఖని మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత.. కాంగ్రెస్ పార్టీలో కొద్దిరోజులు మాత్రమే వాతావరణం సానుకూలంగా ఉంది. ఆ తర్వాత మళ్లీ మొదలైంది.. ఈసారి ఏకంగా కొండా సురేఖ భర్త మురళి తెరమీదకి వచ్చాడు. తను ఏదో చెప్పుకుంటూ పోయాడు. రాహుల్ గాంధీనిప్రధానమంత్రిని చేస్తాడట. ఉన్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మళ్లీ గెలువు సారూ.. రాహుల్ గాంధీని తర్వాత ప్రధానమంత్రిని చేద్దువు గాని..కొండ మురళి దగ్గర ముగ్గురు ముస్లిం డ్రైవర్లు పనిచేస్తారట. పైగా ఆయన దగ్గర రేర్ మోడల్ కారు ఉందట. కూతురితో వాళ్లకు సంబంధం లేదట.. సంబంధం లేదనుకున్నప్పుడు అప్పట్లో సుమంత్ వ్యవహారం లో సుస్మిత మాట్లాడినప్పుడు సురేఖ ఎందుకు సారీ చెప్పినట్టు.. కాంగ్రెస్ పార్టీలో కనీసం ప్రాథమిక సభ్యత్వం కూడా లేని సుస్మిత మంత్రి కుమార్తె హోదాలోనే కదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద విమర్శలు చేసింది.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. ఇంకామిగతా మంత్రుల మీద అడ్డగోలుగా మాట్లాడింది.. ఇవే మాటలు బయటి వాళ్లు మాట్లాడితే పెద్దగా పట్టించుకునే వాళ్ళు కాదు. కానీ.. సురేఖ కుమార్తె హోదాలోనే ఆమె మాట్లాడింది. కొండ మురళి ఈవిషయాన్ని డైవర్ట్ చేయవచ్చు గాని.. అసలు టార్గెట్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డినే.ఆరెడీ సుమంత్ ఓఎస్డిగా ఉన్నప్పుడు చేసిన యవ్వారాలను తవ్వుతోంది ప్రభుత్వం.. మరి కొద్ది రోజుల్లో అసలు నిజాలుబయటపడడం ఖాయం. పైగా మంత్రిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పై ప్రశంసలు కురిపించి.. ఇప్పుడేమో ప్రభుత్వంలో ఎవరూ బాగోలేరు.. కెసిఆర్ మంచోడు.. ఇలాంటి మాటలు మాట్లాడిన తర్వాత అసలు
కాంగ్రెస్ పార్టీలో ఎలా ఉంటారు.. ఎందుకు ఉంటారు.. ఈ విషయం గురించి కొండ మురళి ఆలోచించాడా.. లేదా తన భార్య మాటలతో తన సంబంధం లేదని మళ్ళీ చెప్తాడా.. ఒకసారి కాంగ్రెస్.. మరోసారివైసిపి.. ఆ తర్వాత గులాబీ పార్టీ.. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్.. తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్నప్పుడే.. కేవలం పదవుల కోసం.. ఇతర వ్యవహారాల కోసం వీర విధేయ తెలంగాణ వ్యతిరేకి జగన్ కు జైకొట్టిన చరిత్ర కొండ మురళి దంపతులది.. జగన్ తో చెడిపోయిన తర్వాత మళ్లీ గులాబీ పార్టీ కండువ కప్పుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాయకులు లేనట్టు.. తెలంగాణ వాదులు లేనట్టు కేసీఆర్‌వీళ్లకు కండువా కాపాడు. ఎమ్మెల్యే టికెట్ ఇచ్చాడు.. సురేఖ ఎమ్మెల్యేని చేశాడు. అక్కడ ఏమైనా కుదురుగా ఉన్నారా అంటే.. అక్కడ కూడా ఇదే పంచాయతీలు.. ఎర్రబెల్లి దయాకర్ రావు.. కడియం శ్రీహరి..ఉన్నన్ని రోజులు గెట్టు పంచాయతీలు..ఇంత జరిగిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొండా సురేఖను బుజ్జగించడం ఏంటి.. క్యాబినెట్ హోదా ర్యాంకు పోస్ట్ ఇస్తామని చెప్పడమేంటి.. అంటే రేవంత్‌రెడ్డి పంతం కేవలం అధిష్టానం ముందు వారం రోజులేనా.. రేపట్నాడు ఇలాంటి సంఘటనలు జరిగితే.. అధిష్టానం ముందు పలుకుబడి ఉన్న నాయకులు మళ్లీ పదవులు తెచ్చుకుంటే.. రేవంత్ రెడ్డి పరపతిఏమవుతుంది.. సీఎం కు ఉన్న స్థాయి ఏమవుతుంది.. అసలే అంతంతమాత్రంగానే దేశంలో ఉంది కాంగ్రెస్ పార్టీ. పైగా తెలంగాణ మాత్రమే ఇప్పుడు ఆ పార్టీకి ఒకరకంగా ఆర్థికంగా సపోర్ట్ ఇస్తోంది. ఇలాంటిసమయంలో ముఖ్యమంత్రిని బలహీనపరిచే కుట్ర చేస్తే అది రాహుల్ గాంధీకి అంతిమంగా నష్టం. ఇలాంటి రాజకీయాలు చేసి ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ఎలా అవుతారు.. చివరికి కెసిఆర్‌కోరుకున్నట్టుగానే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాజకీయాలు చూస్తే.. నవ్వు రావడం కాదు.. ఇంకా చాలా వస్తుంది.. 2014 .. 2018 ఎన్నికల్లో చావు దెబ్బ తిన్న తర్వాత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా
లేపాడు.. ఎలా భుజాలకు ఎత్తుకున్నాడు అందరికీ తెలుసు. రేవంత్ రెడ్డి ని డౌన్ చేస్తే ఆటోమేటిక్గా బలపడొచ్చు.. కాంగ్రెస్ పార్టీని తొక్కొచ్చు.. ఇదే గులాబీ బాస్ కెసిఆర్ స్ట్రాటజీ.. అచ్చం దాన్ని అమలుచేస్తోంది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం.. బహుశా ప్రపంచంలో ఏ పార్టీ కూడా ఇంత దిక్కుమాలినతనంతో ఆలోచించదు. పాపం కాంగ్రెస్ పార్టీ.. జాలిపడటం తప్ప చేసేది ఏమీ లేదు.



దొమ్మర పోచంపల్లిలో ఈ నిర్మాణంలో అదనపు అంతస్తులో చర్యలు చేపట్టారు..




# ఎవరి లాభాపేక్ష కోసం..? ఈ చర్యలు..?

## దుండిగల్ సర్కిల్‌లో ఈ కూల్చివేతలు ఎవరిని ఉద్ధరించడానికి..?

- డిప్యూటీ కమిషనర్-ఏసిపి సమక్షంలోనే కూల్చివేతలు.. అయినా అక్రమం అక్రమమే..!
- దుండిగల్ సర్కిల్‌లో వసూల్ రాజాలు..? సిఎంసి ఆదేశాలు బేఖాతర్..?
- గచ్చిబౌలి ఘటనతో దుండిగల్ టౌన్‌ప్లానింగ్‌కు రెట్టింపు కలెక్షన్..?
- ఫార్మాలిటిగా మారిన దుండిగల్ సిఎంసి చర్యలు.. ఒప్పందంలో భాగమేనా..?లి
- అదనపు అంతస్తులు అట్లనే ఉంటయ్..! సెట్‌బ్యాకుల్లో మార్పు ఉండదు.."
- అక్రమ సెల్లార్‌లు అట్లనే ఉంటాయ్.. అక్రమార్కులకు అనుకూలంగానే చర్యలు..!
- తీసుకున్న ముడుపులకు న్యాయం చేస్తున్నారా..? అంటూ ప్రశ్నలు..?
- కూల్చిన అక్రమ నిర్మాణాల వ్యవహారం నెల తర్వాత బట్టబయలు కాక తప్పదు..
- ఔట్ సోర్సింగ్ సిబ్బంది చైన్‌మెన్‌లతో.. కూల్చివేతల పర్వం..ఇదే కరప్షన్‌కి నిదర్శనం?
- అక్రమ కట్టడాలతో ప్రమాదాలు సంభవించినా..! దందా తీరు యధాతథం..?



ఇలా రంధ్రాలు, వెంటనే నిర్మించుకునే వెసులుబాటు..

- అక్రమ అంతస్తులు తరిగేది లేదు.. కూల్చివేతల్లో పారదర్శకత లేదు..
- బాధ్యత లేని చైన్‌మెన్‌లకు కూల్చివేతల ప్రక్రియ అప్పగింత..?
- ఆ బాధ్యతే ఉంటే ఈ అక్రమ కట్టడాలు ఎలా వెలుస్తాయి.. కనీస అవగాహన లేదా..?
- అధికారుల సమక్షంలోనే చర్యలు..? అయినా అక్రమ కట్టడాల్లో మార్పులేవి..?
- చర్యల్లో 'మెలకువలు'.. బాల్కానీలు ఎంచుకుని 'రంధ్రాలు'..?
- తీసుకున్న కూలీకి న్యాయం చేస్తున్నారు సరే..! ప్రజలకు భద్రతేది..?
- దుండిగల్ సర్కిల్ చర్యలపై సవాల్..! సక్రమమేనని నిరూపించగలరా..?

చైన్‌మెన్ పర్యవేక్షణలో బాల్కానీ కూల్చివేతలు..




దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పట్టణ ప్రణాళికలో, బరితెగింపు చర్యలు.. అంటూ విమర్శల నేపథ్యంలో..! అక్రమ కట్టడాల కూల్చివేతలు, లంచాలకు ప్రతీకగా మారాయనే బహిరంగ ఆరోపణలు తలెత్తుతున్నాయి..? అదనపు అంతస్తులు అట్లనే ఉంటున్నాయి.. కేవలం స్లాబ్‌లకు సీసీ కొట్టేసి రంధ్రాలు చేస్తే..? కూల్చేసినట్టేనా.?కనీసం గ్యాస్ కట్టర్‌లు లేవు, గోడల కూల్చివేతలు అసలే లేవు.. ఈ చర్యలు ఎవరిని ఉద్ధరించడానికి..? డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్‌కు సర్కిల్ ప్రజలు ప్రశ్నల వెల్లువ.. ఈ పనికిమాలిన చర్యలు చేపట్టిన స్లాబ్‌లకు రంధ్రాల ప్రక్రియను.. అక్రమార్కులు 5 నిమిషాల్లోనే పూడ్చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారా..? అన్న కీలక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. గచ్చిబౌలి తరహా ప్రమాదాలు కూడా.. ఈ టౌన్‌ప్లానింగ్ వ్యవస్థకు ఉపయోగ పడుతున్నాయా..? అనుకూలంగా మలుచుకుంటున్నారా..? ఈ అక్రమ నిర్మాణాల వెనుక, చైన్‌మెన్‌లే కీలకమా..?పట్టణ ప్రణాళికలో చైన్‌మెన్‌ల వ్యవస్థ ప్రమాదకరంగా తయారైందనే ప్రశ్నలు లేవనెత్తుతోంది.. దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ వసూళ్ళ దందాలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది (చైన్‌మెన్‌లు) కీలకంగా మారారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి.. అవినీతి మయంగా ముఖ్య అధికార ఘనం ఉందని, కూల్చిన నిర్మాణాలు అన్నీ, మళ్ళీ నిర్మించి అధికారుల అవినీతికి చిహ్నాలుగా స్థిరపడ్డాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. సిఎంసి కమిషనర్‌కు సమర్పించే నివేదికల కోసం.. దుండిగల్ సర్కిల్ అధికారులు, ప్రజలను మరింత ప్రమాదంలో పెడుతున్నారని, అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 15:

## మోస్ట్ డేంజరస్ నిర్మాణాలపై ఎందుకీ నిర్లిప్తత..?

నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారనే ఆరోపణలు ఉన్నప్పటికీ..! కొందరు నాయకుల సిఫార్సుల మాటున, ఈ దందా కొనసాగుతుందనే ఆరోపణలకు అధికారులు బలం చేకూరుస్తున్నారా..? కొన్ని బహుళ అంతస్తుల భవనాల విషయంలో మాత్రం చర్యలు లేకపోవడంపై అనుమానాలను రేకెత్తిస్తున్నాయి.. గతంలో కూల్చివేతకు గురైన కొన్ని నిర్మాణాలు తిరిగి పునర్నిర్మాణం చేపట్టినా..! వాటిపై సమర్థవంతమైన చర్యలు ఎందుకు ఉండటం లేదనే ప్రశ్నలు కీలకంగా తలెత్తుతున్నాయి.. ఒకసారి కూల్చిన నిర్మాణాలు మళ్లీ ఎలా నిర్మితం అవుతున్నాయి..? అధికారుల పర్యవేక్షణ లోనే ఈ వ్యవహారం కొనసాగుతున్నాయా..? లేక చర్యల పేరుతో కొంతకాలం హడావుడి చేసి, ఆ తర్వాత మళ్లీ నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నారా..? అన్న అనుమానాలు ప్రశ్నలను లేవనెత్తుతోంది..

-మిగతా 7లో



మరో అక్రమ నిర్మాణంలోనూ చైన్‌మెన్ రాము పర్యవేక్షణలో స్లాబ్‌కు రంధ్రాలు..



ఇలా స్లాబ్‌కు రంధ్రాలు చేస్తే.. అంతస్తులు ఎలా తగ్గుతాయి..?



బహుదూర్‌పల్లిలో అదనపు అంతస్తులు.. స్లాబ్‌కు రంధ్రం చేస్తే, అంతస్తులు కూలినట్టేనా..

# ఎవరి లాభాపేక్ష కోసం..?
# ఈ చర్యలు..?



పిస్తాహౌస్ పక్కన జీరో సెట్‌బ్యాకులు, అదనపు అంతస్తులు.. అక్రమ సెల్లార్.. కమర్షియల్ కాంప్లెక్స్..

- 6 పేజి తరువాయి

అసలు అక్రమ కట్టడాలకు మూలమే అధికార యంత్రాంగమా..? అనుమతుల ప్రక్రియతోనే అక్రమ కట్టడాల వ్యవహారం, ఆరంభం నుండి అధికారులకు తెలియదా..? నిర్మాణం పూర్తయ్యే వరకు నిద్రావస్థలో ఉన్నారా..? ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.. సిఎంసి కమిషనర్ ఆదేశాలు కాగితాలకే పరిమితమా..? సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏమేరకు అమలు చేస్తున్నారు..? దుండిగల్ సర్కిల్‌లో టౌన్‌ప్లానింగ్ చర్యలపై తీవ్ర ఆరోపణలు మోస్ట్ డేంజరస్ భవనాలపై మౌనం.. చిన్న నిర్మాణాలపై మాత్రం హడావుడి..! అదికూడా మొక్కుబడి చర్యలే.. గచ్చిబౌలి అంజయ్యనగర్ ప్రమాద ఘటనతో అప్రమత్తమైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రిజన ఐఏఎస్.. సిఎంసి వ్యాప్తంగా ప్రమాదకర, అనుమతులు లేని నిర్మాణాలపై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే అక్రమ నిర్మాణాలను గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వెలువడిన నేపథ్యంలో.. ఆ ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతున్నాయి..? లేక నివేదికలకే పరిమితమవుతున్నాయా..? అన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.. ముఖ్యంగా దుండిగల్ సర్కిల్-59 పరిధిలో గండిమైసమ్మ, బహదూర్‌పల్లి తదితర ప్రాంతాల్లో టౌన్‌ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. ప్రజల భద్రతకు ప్రత్యక్షంగా ముప్పుగా ఉన్న అత్యంత ప్రమాదకర బహుళ అంతస్తుల నిర్మాణాలను వదిలిపెట్టి.. చిన్నచిన్న ఉల్లంఘనలపై చర్యలు చేపట్టడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని ప్రశ్నిస్తున్నారు..



గండిమైసమ్మలోనే అధికారుల సౌజన్యంతో పేకమేడ, సెట్‌బ్యాకులు నిల్..




కూల్చేసినవే మళ్ళీ ఇలా అద్దెకు సిద్ధం.. అధికారుల చర్యలు ఏవి..?

ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే అక్రమ నిర్మాణాల విషయంలో 'చర్యలు తీసుకున్నాం' నివేదికలు పంపించాం..! అన్న నిర్లక్ష్యపు ధోరణి కంటే..? 'ఎవరినీ వదల్లేదు' అనే ఫలితం ముఖ్యం.. దుండిగల్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలపై చర్యల తీరును సీఎంసీ కమిషనర్ స్వయంగా పరిశీలించి, అవసరమైతే ప్రత్యేక బృందంతో విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు..గచ్చిబౌలి ఘటన నేపథ్యంలో కమిషనర్ స్వయంగా ప్రమాదకర నిర్మాణాలపై దృష్టి సారించి ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. సంబంధిత అధికారులు వ్యవహార శైలి, కమిషనర్ ఆదేశాల అమలుపైనే అనుమానాలు వ్యక్త పరిచే ప్రశ్నలు తలెత్తుతున్నాయి..చర్యలు తీసుకున్న భవనాల జాబితా మాత్రమే కాకుండా.. చర్యలు తీసుకోని మోస్ట్ డేంజరస్ భవనాల జాబితాను కూడా సీఎంసీ ఉన్నతాధికారులు ప్రకటించాలి. ఏ భవనానికి ఎందుకు నోటీసు ఇచ్చారు..? దేనిని ఎందుకు కూల్చారు..? ఏ నిర్మాణాన్ని ఎందుకు వదిలేశారు..? కూల్చిన తర్వాత మళ్లీ నిర్మిస్తే ఎలాంటి చర్యలు తీసుకున్నారు..? అన్న వివరాలను బహిర్గతం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..లి

## అక్రమ నిర్మాణాల కంటే..! ప్రోత్సహించే వ్యవస్థే ప్రమాదకరం..?

అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టడం ఒక నిబంధన ఉల్లంఘన అయితే.. అది జరుగుతున్న విషయం తెలిసినా అడ్డుకోకపోవడం, కూల్చివేత తర్వాత తిరిగి నిర్మాణం జరుగుతున్నా పట్టించుకోకపోవడం మరింత పరిపాలనా వైఫల్యమని స్థానికులు ఆరోపిస్తున్నారు.. అక్రమ నిర్మాణం నిరాటంకంగా వెలుస్తుందంటే కారణం..? దాన్ని గుర్తించి, అడ్డుకోవాల్సిన, చర్యలు తీసుకోవాల్సిన వ్యవస్థ విఫలమైనప్పుడే అది సాధ్యమవుతుందని.. అందువల్ల దుండిగల్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల పెరుగుదలకు అసలు మూలం ఎక్కడుందో ఉన్నతాధికారులు తేల్చాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు..



టెక్ మహీంద్రా ఎదురుగా, కూల్చేసిన అక్రమ నిర్మాణం.. అధికారుల సౌజన్యంతో..

## పెద్దలను వదిలి.. పేదలపై బ్రహ్మాస్త్రమా..?

దుండిగల్ కార్యాలయం పరిసరాల్లోనే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ కట్టడాలు అనేకం ఉండగా..? అదనంగా ఒకటి, రెండు అంతస్తులు నిర్మించిన చిన్న చిన్న భవనాలను ఎంచుకుని, వాటి స్లాబ్‌లకు రంధ్రాలు చేయడం, అవికూడా పాక్షిక కూల్చివేతల వంటి చర్యలకే అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.. చిన్న నిర్మాణాలపై ఆసక్తి చూపుతున్న టౌన్‌ప్లానింగ్.. మోస్ట్ డేంజరస్ భవనాలపై ఎందుకింత నిర్లక్ష్యం..? అని స్థానికులు నిలదీస్తున్నారు..

## ఔట్‌సోర్సింగ్ సిబ్బందికే కీలక బాధ్యతలా..?

మరోవైపు సీఎంసీలో విలీనమైన పట్టణ ప్రణాళిక విభాగంలో కీలక బాధ్యతలను ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కూడా ప్రధాన చర్చకు దారితీస్తున్నాయి. చైన్‌మెన్ బాధ్యతలతో పాటు కంప్యూటర్ ఆపరేటింగ్, కోర్టు వ్యవహారాలకు సంబంధించిన, ముఖ్య పనుల్లోనూ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తున్నారని సమాచారం.. ఇలాంటి కీలక విభాగంలో ఎవరు ఏ పని చేస్తున్నారు..? వారికి అధికారికంగా ఏ బాధ్యతలు అప్పగించారు..? వారి పనిని పర్యవేక్షించేది ఎవరు..? అన్న అంశాలపై సీఎంసీ ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు..

## అనుమతుల మంజూరులో..! అనేక అనుమానాలు..?

పర్మిషన్లు మంజూరు చేయడానికి అనుకూలంగా లేని ప్లాట్లకు, ఇండస్ట్రియల్ జోన్, కన్జర్వేషన్ జోన్ వంటి ప్రాంతాల్లోనూ నిర్మాణ అనుమతులు మంజూరుపై సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములకు సంబంధించిన వ్యవహారాల్లోనూ అనుమతుల మంజూరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. ఈ ఆరోపణలు వాస్తవమా..? కాదా..? అన్నది తేల్చేందుకు మంజూరైన ప్రతి అనుమతిని జోన్, సర్వే నెంబర్, భూమి స్వభావం, యాజమాన్య హక్కులు, మాస్టర్‌ప్లాన్ నిబంధనలు, ఫైల్ ప్రాసెసింగ్ ఆధారంగా ఉన్నతస్థాయి ఆడిట్ చేయాల్సిన అవసరం ఉంది.. మరోవైపు అనుమతులకు జరుగుతున్న నిర్మాణ పనులకు పొంతనే ఉండదు.. అన్నీ రెసిడెన్షియల్ పర్మిషన్‌లే..! అయినా కమర్షియల్ కాంప్లెక్స్‌లుగా వెలుస్తున్నాయంటే..? అధికారుల అవినీతికి నిదర్శనంగా భావించాలా..?




నిరంజన్ కాలనీలో రెండు రెసిడెన్షియల్ అనుమతులతో, ఒకటే వ్యాపార సముదాయం..



పోలీస్ స్టేషన్ సమీపంలో.. 2 పర్మిషన్‌లు ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్..



గండిమైసమ్మలో అగ్గిపెట్టె లాంటి పేకమేడ.. చర్యలు శూన్యం..

# షార్ట్ సర్క్యూట్ ప్రైవేటు బస్సు దగ్ధం



కాలిపోతున్న ప్రైవేటు బస్సు

**ఇబ్రహీంపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 15:** పార్కింగ్ చేసి ఉన్న ఓ ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగి బస్సు దగ్ధమైన ఘటన రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని నయరా పెట్రోల్ బంక్ సమీపంలో శ్రీనివాస ట్రావెల్స్ కు చెందిన బస్సును పార్కింగ్ చేసి ఉంచారు. కాగా బస్సులో ఉన్న ఏసీ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు సమాచారం. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఘటన సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. బస్సులో మంటలు చెలరేగడానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

## నామినేటెడ్ పోస్టులలో సోషల్ ఇంజనీరింగ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 15, పెన్ పవర్:** తెలంగాణలో ఏడాదిపాటు కేబినెట్ విస్తరణ అంశం హాట్ టాపిక్‌గా ఉండేది. ఈ క్రమంలో మహమ్మద్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలను కొన్ని నెలల కిందట మంత్రి పదవులు వరించాయి. అయినా మరో ముగ్గురికి కేబినెట్ బెర్త్ ఇవ్వడానికి అవకాశం ఉండటంతో తెలంగాణలో కాంగ్రెస్ నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. తాజాగా మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేశారు. ఈ క్రమంలో నామినేటెడ్ పదవుల భర్తీ అంశం తెరపైకి వచ్చింది.తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి సుమారు 50 కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్ల పదవులను భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఈ మేరకు సిద్ధం చేసిన అభ్యర్థుల జాబితాను సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఏఐసీసీ రాష్ట్ర ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌కు పంపనున్నారు. వారి నుంచి ఆమోదం లభిస్తే అధికారిక ప్రకటన వెలువడనుందని తెలిసిందే. 2024 జులైలో రెండేళ్ల పదవీకాలంతో నియమితులైన పలువురు నేతల పదవీకాలం ఈ ఏడాది జులైతో ముగియగా, మరికొందరికి అవకాశాలు కల్పించారు. అయితే పదవులు పొందిన కొందరు నాయకులు పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించడం లేదని పీసీసీ అంతర్గత సమీక్షలో అసంతృప్తి వ్యక్తమైనట్లు తెలుస్తోంది. ఇలాంటి వారికి మళ్లీ అవకాశం ఇవ్వకూడదని, పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల మధ్య ఉంటున్న నేతలకు ఛాన్స్ఇచ్చేందుకు పీసీసీ, ఏఐసీసీ కీలక నిర్ణయాలు తీసుకోనుంది. మరోసారి తమకే ఛాన్స్ ఇవ్వాలని ఆ నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల ద్వారా అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. కానీ పార్టీ కోసం శ్రమించేవారికే పదవులు ఇవ్వాలని భావిస్తోంది.నామినేటెడ్ పదవుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ మార్గదర్శకాలు జారీచేసింది. ఎస్సీ వర్గీకరణ అమలుతో తమ జనాభా నిష్పత్తికి అనుగుణంగా పదవులు కేటాయించాలని మాదిగ సామాజికవర్గ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కులగణన నివేదికల ఆధారంగా గతంలోపెద్దగా ప్రాతినిధ్యం దక్కని కులాలకు ప్రాధాన్యమివ్వనున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించిన నేతల జాబితాలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి తెప్పించుకుని వారికి అవకాశం కల్పిస్తామని పీసీసీవర్గాలు తెలిపాయి. కాగా, జులైలో పదవీకాలం పూర్తయిన నిర్మలా జగ్గారెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి, శివసేనారెడ్డి, మెట్టు సాయికుమార్, ఈరవత్రి అనిల్, బెల్లయ్య నాయక్, ప్రీతం, మల్‌రెడ్డి రాంరెడ్డి, నూతి శ్రీకాంత్‌వంటి వారికి మరోసారి అవకాశం ఇవ్వడంపై ప్రతిపాదనలు ఉన్నాయి. శివసేనారెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ రాకపోతే కనుక తిరిగి నామినేటెడ్ పదవి కన్ఫామ్ అని పార్టీలో వినిపిస్తోంది. పలువురు నాయకులు తొలిసారి పదవులు దక్కించుకోనున్నారు.

## 22A భూముల వివాదమా... సంక్షోభమా

**హైదరాబాద్, సెప్టెంబర్ 15, పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాల్లో రిజిస్ట్రేషన్ల చట్టంలోని సెక్షన్ 22A నిషేధిత భూముల జాబితా అంశం తీవ్ర దుమారం రేపుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం 16 లక్షల ఎకరాలు మాత్రమేనిషేధిత జాబితాలో ఉంటే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏకంగా కోటి 16 లక్షల ఎకరాలను 22A పరిధిలోకి నెట్టేశారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిస్తున్నారు. మరోవైపు, 22Aకింద పొరపాటుగా చేరిన ప్రైవేట్ భూములు కేవలం కొన్ని వేల ఎకరాలు లేదా కొన్ని లక్షల ఎకరాలేనని, గత ప్రభుత్వ హయాంలో ఉన్న రికార్డులను సవరించే క్రమంలో డిజిటల్ డేటా అప్‌డేట్‌లో జరిగినసాంకేతిక పొరపాట్లను మాత్రమే బీఆర్ఎస్ పెద్దది చేసి చూపిస్తోంది అని ప్రభుత్వ వర్గాలు, చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ ఖండిస్తున్నారు. ఎవరి లెక్కల్లో నిజముంది, అసలు సమస్య తీవ్రత ఎంత అనే అంశంపై రాజకీయ పరిశీలన ఆసక్తికరంగా మారింది.సాంకేతికంగా పరిశీలిస్తే, తెలంగాణ మొత్తం వైశాల్యం దాదాపు 2.75 కోట్ల ఎకరాలు కాగా, అందులో దాదాపు 1.5 కోట్ల ఎకరాలకు మాత్రమే పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఉన్నాయి. మిగిలిన భూమి ప్రభుత్వ, అటవీ, అసైన్డ్, ఇనాం, దేవాదాయ, వక్ఫ్ మరియు వివిధ వివాదాల్లో ఉన్న భూములు. రెవెన్యూ రికార్డులను ధరణి నుంచి కొత్తగా తెచ్చిన భూభారతి సిస్టమ్‌లోకి డిజిటలైజ్ చేసే సమయంలో, చట్టబద్ధమైన క్లారిటీ లేని నిరుపయోగ లేదా అసైన్డ్, ప్రభుత్వ భూముల కేటగిరీలన్నింటినీ సిస్టమ్ ఆటోమేటిక్‌గా 22ఎ డ్రావర్లోకి నెట్టేసింది. కేటీఆర్ చెబుతున్న కోటి ఎకరాల లెక్కలో అటవీ భూములు, ప్రభుత్వ రిజర్వ్ కేటగిరీలు, చెరువులు, కుంటలు , పాత అసైన్డ్ భూములు ఉన్నాయి. అయితే, సాధారణ ప్రజలకు సంబంధించిన ప్రైవేట్ పట్టా భూములు ఇందులో చిక్కుకోవడం వల్లనే అసలు వివాదం రాజుకుంది.వాస్తవానికి క్షేత్రస్థాయిలో సమస్య తీవ్రత ఉందా అంటే.. ఖచ్చితంగా హైదరాబాద్ చుట్టుపక్కల మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోనూ,ఉమ్మడి జిల్లాల పట్టణ ప్రాంతాల్లోనూ లేఅవుట్లు, ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన సామాన్యులకు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇన్నాళ్లు క్రయవిక్రయాలు జరిగిన భూములు ఉన్నట్టుండి22ఎ లోకి మారడంతో ప్లాట్ల యజమానులు అభద్రతాభావానికి గురయ్యారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా అసెంబ్లీ వేదికగానూ, ప్రెస్ మీట్లలోనూ స్పందిస్తూ సాంకేతిక పొరపాట్లవల్ల కొన్ని ప్రైవేట్ ఆస్తులు 22ఎలోకి వచ్చాయి, బాధితులకు క్షమాపణలు చెబుతున్నాం అని ప్రకటించాల్సి వచ్చింది. ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి విజ్ఞప్తులుస్వీకరిస్తుండటం ప్రభుత్వం సమస్య ఉనికిని అంగీకరించినట్లే స్పష్టం చేస్తోంది.అసెంబ్లీ ఎన్నికల ఓటమి, పార్లమెంట్ ఎన్నికల దెబ్బ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిఫెన్స్ లోకి నెట్టేందుకు బీఆర్ఎస్ కు'22ఎ' ఒక బలమైన ఆయుధంగా దొరికింది. తెలంగాణలో భూమి అనేది అత్యంత భావోద్వేగపూరితమైన అంశం. గతంలో తాము తెచ్చిన ధరణిని కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించినందున, ఇప్పుడుకాంగ్రెస్ తెచ్చిన రెవెన్యూ మార్పుల లోపాలను ఎండగట్టడానికి కేటీఆర్, హరీశ్‌రావు ఈ అంశాన్ని ముమ్మరంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ప్రజా పోరాటాలుగా కంటే, ప్రతిపక్ష పార్టీగా బాధితుల సమావేశాలుఏర్పాటు చేసి ప్రభుత్వం భూములను కాజేయడానికే 22ఎ ని వాడుతోంది అనే నెరేటివ్‌ను సెట్ చేయడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. బాధితులు ఎందుకు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేయడం లేదనేదానికి కారణం.. ఈ ఇబ్బంది పడుతున్న వారిలో ఎక్కువ మంది పట్టణాల్లోని మధ్యతరగతి చెందిన ప్లాట్ల యజమానులు కావడమే. వీరు ప్రజా ఉద్యమాల కంటే చట్టపరమైన పరిష్కారాలకో లేదాకలెక్టరేట్లలో దరఖాస్తులు చేసుకునే మార్గానికో ప్రాధాన్యత ఇస్తారు. పైగా, ప్రభుత్వం సవరణ ప్రక్రియను వేగవంతం చేసి, అభ్యంతరాలను స్వీకరిస్తుండటంతో మా భూమి మాకు వస్తుందిలే అనే ఆశతోచాలామంది వేచి చూసే ధోరణిలో ఉన్నారు. 22ఎ వివాదంలో కోటి ఎకరాలు ఆక్రమణలకు గురవుతున్నాయి అన్నది బీఆర్ఎస్ రాజకీయంగా పెంచి చూపుతున్న అంకె అయితే, ఏమీ లేదంతాసాధారణమే అనడం కాంగ్రెస్ డిఫెన్సివ్ టాక్టిక్. రాత్రికి రాత్రే ప్రైవేట్ ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళ్లడం వల్ల సామాన్య ప్రజల్లో ఆందోళన కలగడం పచ్చని నిజం. ఈ సమస్యను ఎంత త్వరగా క్లియర్ చేసి,నిజమైన హక్కుదారులకు క్లియరెన్స్ ఇస్తే.. అంత త్వరగా కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ విసురుతున్న రాజకీయ బాణాల నుంచి బయటపడగలదు.





# ఆర్‌జికేలో యుజిడి సమస్యలపై.. ప్రజలను కలిసిన వారాల వినోద్..

- ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ..
- 1 నుంచి 14 బ్లాకుల వరకు పర్యటించి స్థానికుల సమస్యల పరిశీలన..
- 292 డివిజన్ సాయిబాబా నగర్ ఆర్‌జికేలో 103 బ్లాక్‌లో డ్రైనేజీ సమస్య..
- శాశ్వత పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేస్తామని హామీ ఇచ్చారు..
- రాజ్‌కుమార్ ముదిరాజ్, తారా సింగ్, రాజు యాదవ్, బస్తీవాసులు పాల్గొన్నారు..



కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 15:కొంపల్లి సర్కిల్-56 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిబాబా నగర్ 292 డివిజన్ సూరారం కాలనీ ఆర్‌జికే కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతూ స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్ పాదయాత్ర చేపట్టారు.. ముఖ్యంగా 103 బ్లాక్ వద్ద కొంతకాలంగా యుజిడి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వినోద్ కుమార్ వెంటనే స్పందించారు.. మంగళవారం 103 బ్లాక్ ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిశీలించారు.. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య తీవ్రతను వివరించారు. కేవలం 103 బ్లాక్‌కే పరిమితం కాకుండా ఆర్‌జికేలోని 1 నుంచి 14 బ్లాకుల వరకు పాదయాత్రగా పర్యటిస్తూ ఆయా ప్రాంతాల్లో నెలకొన్న యుజిడి లైన్ సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మురుగు నీటి సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించారు.. దోమలు దుర్వాసనలతో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని వినోద్ కుమార్ భావించారు.. దీంతో ఈ సమస్యను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వినోద్ కుమార్ తెలిపారు.. అధికారులతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.. స్థానికుల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు బస్తీలో పాదయాత్ర నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్ ముదిరాజ్, తారా సింగ్, రాజు యాదవ్, రంగప్ప, బద్రి, జై సింహా రెడ్డి, నరసింహ గౌడ్, జహీర్, జగన్, కిరోసిన్ శీనుతో పాటు మహిళలు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# గులాబీ వైపు..దానం చూపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 15, పెన్ పవర్:**
హైదరాబాద్ రాజకీయాల్లో సీనియర్ నాయకుడు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహార శైలి ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న దానం, గడిచిన కొన్ని రోజులుగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపైనే బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక డ్రా కార్యక్రమంలో తనకు కనీసం సమాచారం ఇవ్వలేదని ప్రోటోకాల్ రచ్చ చేయడం, అసెంబ్లీ సాక్షిగా తన స్నేహితుడు పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడటం రాజకీయ వర్గాలను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది. దీనికి తోడు మాజీ సీఎం కేసీఆర్ పాలనను, ఆయన విజన్‌ను పొగుడుతూ కామెంట్లు చేయడం చూస్తుంటే.. దానం నాగేందర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారనే ప్రచారం జోరందుకుంది.కాంగ్రెస్‌లో చేరి తనకు దక్కిందేమీ లేదనే తీవ్ర తీవ్ర నైరాశ్యంలో దానం ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత, ఆయనకు మంత్రివర్గంలో చోటు దక్కుతుందనే ప్రచారం జరిగింది. అయితే డిగ్రేడ్ ఇమేజ్, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ముప్పు కత్తిలా వేలాడుతుండటం, హైదరాబాద్ కాంగ్రెస్ రాజకీయాల్లో సొంత పార్టీ నేతల నుంచే వస్తున్న ఆధిపత్య పోరుతో దానం తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. కాంగ్రెస్‌లో ఉండి సాధించేది ఏమీ లేకపోగా, నియోజకవర్గంలోనూ పట్టు కోల్పోయే ప్రమాదం ఉందనే భావనతోనే ఆయన తిరిగి పాత గూటికి వెళ్లేందుకు సంకేతాలు ఇస్తున్నారనే విశ్లేషణలు ఉన్నాయి.

అయితే, ఇక్కడ అసలైన ట్విస్ట్ ఏంటంటే.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దానం నాగేందర్‌ను మళ్లీ పార్టీలోకి ఆహ్వానిస్తారా లేదా అనేది? 2023 ఎన్నికల తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ మొదటి వరుసలో ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలోకి వెళ్లగానే మరోలా మారిన నేతలను తిరిగి చేర్చుకుంటే పార్టీ క్యాడర్‌కు ఎలాంటి సంకేతాలు వెళ్తాయనే ఆలోచన బీఆర్ఎస్ అధిష్ఠానంలో ఉంది. దానం లాయలిటీ పై కేసీఆర్‌కు ఏమాత్రం గురి లేకపోతే, ఆయనను కనీసం ఫార్మ్‌హౌస్‌లోకి కూడా రానివ్వరనే అభిప్రాయం ఉంది.మరో కోణంలో చూస్తే బీఆర్ఎస్‌కు హైదరాబాద్‌లో బలమైన మాస్ లీడర్ల అవసరం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దానం నాగేందర్‌కు దశాబ్దాలుగా సొంత క్యాడర్ ఉంది. నగరంలో బీఆర్ఎస్ బలాన్ని నిలబెట్టుకోవడానికి, బిసి సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతగా దానం సేవలు ఉపయోగపడతాయని గులాబీ దళం భావిస్తే ఆయనకు తలుపులు తెరిచే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేయడానికి దానం లాంటి నేత తిరుగుబాట పట్టడం బీఆర్ఎస్‌కు రాజకీయంగా పెద్ద విజయం అవుతుంది.



ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. ఒకవేళ దానం మళ్లీ పార్టీలోకి వస్తే, ఇన్నాళ్లు ఆయనను విమర్శించిన స్థానిక బీఆర్ఎస్ నేతలు ఆయనతో కలసి పనిచేస్తారా అనేది మరో సవాలు. కాంగ్రెస్‌లో ఇమడలేక, ప్రభుత్వ తీరుపై అసహనంతో ఉన్న దానం నాగేందర్ బీఆర్ఎస్ వైపు వంగి చూడటం హైదరాబాద్ రాజకీయాల్లో పెద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. కేసీఆర్ మనసు కరిగి దానంకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేక నమ్మకం లేని నేత అని పక్కన పెడతారా అనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి.. ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-Vను కోరిన సీఎం రేవంత్

-4 పేజి తరువాయి

మాట్లాడుతూ.. 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అగాఖాన్ ఫౌండేషన్‌పై మాకు అత్యంత గౌరవం ఉంది. మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగాఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని, కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించుకున్నాం.

**మూసీ నదితో నైట్ ఎకానమీ..**

మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. మూసీ పరీవాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగాఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నాం. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నాం. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం. మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతాం.

**15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్..**

2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. నెట్-జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ ఉండబోతుంది. ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోంది. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ లాంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయి అని రేవంత్‌రెడ్డి ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-ఎకు వివరించారు.

# కేశినేని చిన్న కొడుకు పొలిటికల్ ఎంట్రీ..

**విజయవాడ, సెప్టెంబర్ 15, పెన్ పవర్:**
విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కుమారుడు వెంకట్ రాజకీయాల్లోకి వస్తున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆయన మేయర్ రేసులో ఉన్నారంటూ కొంతమంది పోస్టులు పెట్టారు. ఈ ప్రచారంపై ఎంపీ చిన్ని స్పందించారు. తన కుమారుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. తన కుమారుడు ప్రస్తుతం వ్యాపార కార్యలకలాపాలలో ఉన్నట్లు తెలిపారు విజయవాడ ఎంపీ చిన్ని.విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్) కుమారుడు వెంకట్ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారా? అంటూ కొద్దిరోజులుగా కేశినేని చిన్ని కుమారుడి పొలిటికల్ ఎంట్రీపై సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. వెంకట్ విజయవాడ మేయర్ రేసులో ఉన్నారంటూ కొంతమంది సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. తాజాగా ఈ అంశంపై ఎంపీ కేశినేని చిన్ని స్పందించారు.. తన కుమారుడి రాజకీయ ప్రవేశంపై స్పష్టత ఇచ్చారుతన కుమారుడు కేశినేని వెంకట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందని.. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టత ఇచ్చారు ఎంపీ కేశినేని చిన్ని. వెంకట్ ప్రస్తుతం తన వ్యాపార కార్యకలాపాలకు మాత్రమే పరిమితం అయ్యారని.. క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారని తెలిపారు. కాబట్టి ఇటువంటి నిరాధారమైన ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని విజ్ఞప్తి చేశారు.విజయవాడ మేయర్ రేసులో 'జెన్ జీ' మార్క్.. కేశినేని వెంకట్ బాబు విజన్ అండ్ మిషన్ అంటూ కొందరు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు.విజయవాడ నగర కార్పొరేషన్ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోందన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కుమారుడు కేశినేని వెంకట్ మేయర్ రేసులో నవతరం



ఆలోచనలకు ప్రతీకగా, 'జెన్ జీ' ప్రతినిధిగా రంగంలోకి దిగుతున్నారన్నారు. నగర యువత ఆకాంక్షలను చట్టసభలు, పాలనా వేదికలపై వినిపించేందుకు సిద్ధమవుతున్నారనేది ఆ పోస్ట్ సారాంశం.అంతర్జాతీయ ప్రమాణాలపై అవగాహనతో విజయవాడను సాంకేతికతతో అనుసంధానించిన 'స్మార్ట్ సిటీ'గా మార్చడమే ప్రధాన ధ్యేయమని పోస్ట్‌లో ప్రస్తావించారు. యువత -- ఉపాధి -- స్కిల్ హబ్స్: స్థానిక యువత కోసం ఐటీ/స్టార్టప్ అవకాశాలు పెంపొందించడం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు స్థాపించడం మరియు క్రీడా ప్రాంగణాలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఎంపీ కేశినేని చిన్ని ప్రజాసేవా నిబద్ధతతో డివిజన్ల వారీగా స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడతారన్నారు. పచ్చదనం ండ ఆధునిక మౌలిక వసతులు: భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, ఆధునిక పారిశుధ్య యాజమాన్యం, సులభతర రవాణా మరియు కెనాల్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు స్పష్టమైన రోడ్ మ్యాప్ ఉందన్నారు. సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా పరిపాలనలో వేగం, పారదర్శకత తీసుకొస్తూ.. విజయవాడ నగర అభివృద్ధికి సరికొత్త దిశానిర్దేశం చేయడానికి వెంకట్ బాబు రాక నగరంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతోందని ప్రచారం చేస్తున్నారు. ఈ పోస్టులపై కేశినేని చిన్ని స్పందించారు.. తన కుమారుడి పొలిటికల్ ఎంట్రీపై జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని.. క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారని స్పష్టత ఇచ్చారు.

# జగన్ మైండ్ గేమ్ స్టార్ట్...

**నెల్లూరు, సెప్టెంబర్ 15, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న పిలుపులు, వేస్తున్న పావులు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా మెగా డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆయన సాగిస్తున్న సుదీర్ఘ పోరాటంలో.. అనూహ్యంగా అధికార కూటమిలోని బీజేపీ, జనసేన పార్టీలను లక్ష్యంగా చేసుకోవడం పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ప్రభుత్వం ఎన్ని రకాల వివరణలు ఇచ్చినా, గణాంకాలు ముందుంచినా డీఎస్సీపై తన ఆరోపణలకే కట్టుబడి ఉన్న జగన్.. ఈ క్రమంలో టీడీపీతో సాగుతున్న కూటమి నుంచి బీజేపీ, జనసేన తక్షణమే బయటకు రావాలి అని డిమాండ్ చేయడం వెనుక ఎలాంటి వ్యూహం ఉందనేది ఆసక్తికరంగా మారింది.గత కొన్నేళ్లుగా కేంద్రంలోని బీజేపీ పెద్దలతో జగన్‌కు ఉన్న సాన్నిహిత్యం బహిరంగ రహస్యమే. గతంలో వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు కానీ, ప్రతిపక్షంలోకి వచ్చాక కానీ ఆయన కేంద్ర ప్రభుత్వంపై లేదా ప్రధాని మోదీపై నేరుగా విమర్శలు చేసిన దాఖలాలు లేవు. అలాంటి జగన్, ఇప్పుడు టీడీపీ నేతృత్వంలోని కూటమి నుంచి బీజేపీ, జనసేన వైదొలగాలని గొంతు ఎత్తడం వెనుక ప్రధానంగా కూటమి ఐక్యతను దెబ్బతీసే పెద్ద వ్యూహం దాగి ఉందనేది పొలిటికల్ ఎనలిస్ట్‌ల ప్రాథమిక అంచనా. 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్లే వైఎస్ఆర్‌సీపీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు లేదా భవిష్యత్ సమరాల నాటికి ఈ బంధంలో



చీలికలు తెస్తే తప్ప, రాజకీయంగా కోలుకోవడం కష్టమనే ఆలోచనతోనే జగన్ ఈ డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నారని భావించవచ్చు.డీఎస్సీ వివాదాన్ని కేవలం విద్యాశాఖ , టీడీపీ ప్రభుత్వ వైఫల్యంగా మాత్రమే కాకుండా, మొత్తం కూటమి ప్రభుత్వ నైతిక వైఫల్యంగా చిత్రించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని మండిపడుతున్న ఆయన, ఈ పాపంలో బీజేపీ, జనసేనలు కూడా భాగస్వాములు కాకూడదంటే వెంటనే బయటకు రావాలని నైతిక ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి భాగస్వామ్య పక్షాల్లో అంతర్గత అనుమానాలను, విభేదాలను రేకెత్తించడం ద్వారా టీడీపీని ఒంటరిని చేయాలనేది జగన్ వ్యూహంలో భాగం. ఇటీవల కాక్రోచ్ కామెంట్స్, పోరాట వ్యూహాలపై జగన్ మాట్లాడిన తీరును చూస్తే.. ఇది కేవలం కూటమిని విచ్ఛిన్నం చేసే వ్యూహమే కాకుండా, రాబోయే రోజుల్లో కేంద్రంలోని బీజేపీపై కూడా పూర్తిస్థాయిలో వ్యతిరేక గళం విప్పడానికి ఇస్తున్న ముందస్తు సంకేతామా అనే కోణంలోనూ విశ్లేషణలు సాగుతున్నాయి. ఇన్నాళ్లూ కేంద్రంతో మైత్రిని కొనసాగించినా తమకు దక్కిన రాజకీయ ప్రయోజనం ఏమీ లేదని, ప్రతిపక్షంగా నిలదొక్కుకోవాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒకేసారి విరుచుకుపడటమే ఏకైక మార్గమని వైఎస్ఆర్‌సీపీ భావిస్తూ ఉండవచ్చు.ఈ విమర్శలు ఫలిస్తాయా అంటే ఆచరణలో అది సాధ్యపడేలా కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన, కేంద్రంలోని బీజేపీ నాయకత్వం టీడీపీతో అత్యంత బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తున్నాయి. జగన్ చేస్తున్న ఈ డిమాండ్లను కూటమి నేతలు తేలిగ్గా కొట్టిపారేస్తున్నారు. తన సొంత రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, క్యాడర్‌లో ఉత్సాహం నింపడానికి జగన్ ఆడుతున్న మైండ్ గేమ్ ఇది తప్ప, దీనివల్ల కూటమి విచ్ఛిన్నమయ్యే అవకాశం శూన్యమని అధికార పక్షం కౌంటర్ ఇస్తోంది. డీఎస్సీ అక్రమాల నెపంతో కూటమి పునాదులను కదిలించేందుకు జగన్ చేస్తున్న ఈ ప్రయత్నం ఏపీ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తుందో లేక కేవలం ఒక రాజకీయ ప్రకటనగానే మిగిలిపోతుందో వేచి చూడాలి.

# వైసీపీకి భీమిలి టెన్షన్

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 15, పెన్ పవర్:**
భీమిలి వైసీపీ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు ఆ పార్టీని వీడటం పొలిటికల్ ఈక్వేషన్స్‌ను మార్చేస్తుంది. గ్రేటర్ విశాఖ పరిధిలో ఉన్న భీమిలి రాజకీయంగా చాలా ప్రాముఖ్యత ఉన్న నియోజకవర్గం. ఈ సెగ్మెంట్‌లో పట్టు పెంచుకోవాలని వైసీపీ ఆవిర్భావం నుంచి ఎన్నో ప్రయోగాలు చేస్తూ వస్తుంది. ఒక్క 2019లో పార్టీ వేవ్ వచ్చినప్పుడు మినహా.. 2014, 2024లో రెండుసార్లు ఫ్యాన్ పార్టీ ఇక్కడ ఓడిపోయింది. అయితే ఇప్పుడు చిన్న శ్రీను తర్వాత భీమిలిలో వైసీపీకి పెద్దదిక్కెవరు అనేది బిగ్ క్వశ్చన్ మార్క్‌గా మారింది. పార్టీ, క్యాడర్ లీడర్లను ముందుండి నడిపించడమే కాకుండా..చిన్న శ్రీను ప్లేస్‌ను రీప్లేస్ చేసే లీడర్ ఎవరు.? మళ్లీ కొత్త నేతను తెరపైకి తెస్తారా.? విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌ను వైసీపీ అధిష్టానం భీమిలికి షిఫ్ట్ చేస్తుందా అనేది చర్చనీయాంశంగా మారింది.కొత్త చట్టాలను పరిశీలించండివిశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది. టీడీపీ ఆవిర్భవించిన తర్వాత ఇప్పటిదాకా పది సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే భీమిలిలో టీడీపీ ఏడు సార్లు గెలిచింది. కాంగ్రెస్ ప్రజారాజ్యం, వైసీపీ ఒక్కోసారి గెలిచాయి. ఇక భీమిలిలో 2019లో వైసీపీ గెలిచినా రాజకీయంగా పట్టు సాధించలేకపోయింది. మూడు వర్గాలు ఆరు గ్రూపులు అన్నట్లుగా అంతర్గత కుమ్ములాటలతో సరిపెట్టారు. మరోవైపు భీమిలీ వైసీపీ నాయకత్వ బాధ్యతలు ఎవరికి ఇచ్చినా వారు తప్పుకోవడం నెగెటివ్ సెంటిమెంట్‌గా టాక్ నడుస్తోంది. దాంతో విశాఖ జిల్లాలో రాజకీయంగా ఎంతో కీలకమైన ఈ నియోజకవర్గంలో వైసీపీ ఇప్పుడు అయోమయంలో పడిపోయినట్లు అవుతోంది.భీమిలి ఇంచార్జ్‌గా 2024 డిసెంబర్‌లో చిన్న శ్రీనుకు బాధ్యతలు అప్పగించింది వైసీపీ అధినాయకత్వం. దాదాపుగా రెండేళ్ల పాటు ఆయన పార్టీ బాధ్యతలను చూస్తూ వచ్చారు. అంగబలం అర్ధ బలం ఉండటంతో పాటు బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో ఆయన భీమిలిలో వైసీపీని పటిష్టం చేసేందుకు ఎంతో కొంత శ్రమించారు. ఆయనే 2029 ఎన్నికల్లో భీమిలి నుంచి ఎమ్మెల్యేగా వైసీపీ తరపున చేస్తారని అంతా అనుకున్నారు. కానీ స్థానిక ఎన్నికల ముందే ఆయన సడెన్‌గా ఫ్యాన్ నీడ నుంచి బయటకు వచ్చి సైకిలెక్కేశారు. దాంతో లోకల్ ఫైట్ దూసుకొస్తున్న వేళ వైసీపీ ఇక్కడ నాయకత్వ



లేమితో సతమతమవుతోంది. వైసీపీ గడచిన మూడు ఎన్నికల్లో ఇద్దరికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చింది. అందులో 2014లో వైసీపీ నుంచి పోటీ చేసిన కర్రి రాము అయితే అప్పట్లో ఓడిపోగానే వైసీపీకి రాజీనామా చేశారు.రాజకీయ వార్తలు చదవండి2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన అవంతి శ్రీనివాస్ భీమిలి నుంచి పోటీ చేసి గెలిచి మంత్రి అయ్యారు. 2024 ఎన్నికల్లో కూడా ఆయనే పోటీ చేశారు. తీరా ఓటమి చెందగానే పార్టీకి రాజీనామా చేశారు. ఆయన ప్లేస్‌లో చిన్న శ్రీనును ఇంచార్జ్‌గా పెడితే..సరిగ్గా స్థానిక ఎన్నికల వేళ ఆయన సైకిల్ ఎక్కేయడంతో వైసీపీ క్యాడర్ ఆందోళన చెందుతోంది. లోకల్ బాడీస్‌లో ఏకగ్రీవాలు జరగనిచ్చే ముచ్చటే లేదని వైసీపీ అంటోంది. కానీ భీమిలీ సీటులో ఆ పార్టీకి ఇంచార్జే లేడు. ఒకవేళ ఇప్పటికిప్పుడు ఎవరిని తెచ్చిపెట్టినా కూడా ఆయన అందరికీ పరిచయం అయ్యేలోపే స్థానిక ఎన్నికల అయిపోతాయని అంటున్నారు.మరోవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన అన్ని విధాలుగా రాజకీయంగా పట్టు బిగించారు. దానికి తోడు భీమిలిలో జనసేన, టీడీపీ రెండూ కూడా బలంగా ఉన్నాయి. భీమిలి ఇంచార్జ్ విషయంలో వైసీపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి

## రాజకీయాలలో కులాల పట్టింపులు

**ఏలూరు, సెప్టెంబర్ 15, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. సహజంగానే ఏపీ రాజకీయాలలో కులాల పట్టింపులు ఎక్కువగా ఉంటాయి. ఎన్నికల సమయంలో ఇవి ఎక్కువ ప్రభావం చూపిస్తుంటాయి.2024 లో జరిగిన ఎన్నికల్లో ఏపీ రాష్ట్రంలో జనసేన, బిజెపి, టిడిపి కలిసి పోటీ చేశాయి. కూటమిగా ఏర్పడి అధికారాన్ని దక్కించుకున్నాయి. మూడు పార్టీలకు కూటమి ప్రభుత్వంలో సముచిత ప్రాధాన్యం లభించింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. ఏపీ అభివృద్ధి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో మూడు పార్టీలకు తన ప్రాధాన్యం దక్కే విధంగా ఆయన అడుగులు వేస్తున్నారు.మూడు పార్టీల అధినాయకులు ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యం ఉండే విధంగా ఆలోచనలు చేస్తుంటే క్షేత్రస్థాయిలో పరిస్థితి మరో విధంగా ఉంది. కొంతమంది ఎమ్మెల్యేలు.. మిగతా నాయకులు వేరే విధంగా వ్యవహరిస్తున్నారు. వైసిపికి లాభం చేకూర్చే విధంగా మాట్లాడుతున్నారు. సహజంగానే ఇలాంటి అవకాశం కోసం వైసిపి ఎదురుచూస్తూ ఉంటుంది. పైగా ఆ పార్టీ చేతిలో మీడియా ఉంది. అందువల్లే జనసేన, టిడిపి, బిజెపి లో దిగువ స్థాయి నాయకుల అసంతృప్తి వ్యాఖ్యలకు విపరీతమైన ప్రాధాన్యం ఇస్తూ ఉంది. ఇలాంటి వ్యాఖ్యల వల్ల ప్రజల్లో నాయకులు చులకన అవుతారు. కానీ ఆ విషయం కూటమిలోని పార్టీల కిందిస్థాయి నాయకులకు అర్థం కావడం లేదు.తాజాగా జనసేన తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ స్థానిక ఎన్నికల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. జనసేన గెలిచిన చోట టిడిపి వాళ్ళను గౌరవిస్తున్నామని.. టిడిపి వాళ్ళు గెలిచిన చోట జనసేన నాయకులను గౌరవించడం లేదని.. ఈ సమస్య మీద నేరుగా ఒకే చంద్రబాబు.. పవన్ కళ్యాణ్ తో మాట్లాడుతామని శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు. గడచిన కొంతకాలంగా కార్యకర్తల బాధ చూశామని.. ఇకపై వారు బాధపడకుండా చూసుకుంటామని శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యకర్తల ప్రవర్తన ఆధారంగా టికెట్లు కేటాయిస్తామని.. స్థానిక ఎన్నికల్లో గెలిపించుకునే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంటామని శ్రీనివాస్ హామీ ఇచ్చారు.ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఇటువంటి వ్యాఖ్యలను అంతర్గతంగా చేసుకోవాలి. సాధారణంగా ఒక కుటుంబంలో ఎన్నో సమస్యలు ఉంటాయి.. సానుకూల ధోరణిలో మాట్లాడుతూ ఉంటే ఆ సమస్యలు పరిష్కారం అవుతూ ఉంటాయి. కూటమిగా ఉన్న మూడు పార్టీలలో కూడా సమస్యలు లేవని కాదు. కాకపోతే వాటిని సానుకూల దృక్పథంతో చర్చించుకుంటే బాగుంటుంది. అలాకాకుండా ఇలా అసంతృప్తి వ్యక్తం చేస్తుంటే సమస్యలు వెలుగు చూస్తూనే ఉంటాయి. ఇక్కడ జనసేన నాయకులకు టిడిపి ఎమ్మెల్యేలు గౌరవం ఇవ్వాలి. వాళ్ల సమస్యలను పరిష్కరించుకోవాలి. ఏదైనా ఉంటే కలిసి మాట్లాడుకోవాలి. అలాకాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే మొదటికే మోసం వస్తుంది. స్థానిక ఎన్నికల సమయంలో ఇటువంటి ధోరణి కొనసాగిస్తే కూటమికి మొదటికే మోసం వస్తుంది.

## స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ఉద్యోగులకు కొత్త బాధ్యతలు..

**విజయవాడ, సెప్టెంబర్ 15, పెన్ పవర్:**
ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ వసతి గృహాల్లో కేర్ టేకర్లను నియమించనుంది. మొత్తం వి222 మందిని విద్యార్థుల సంరక్షణ కోసం నియామకం చేపట్టనుంది. ఈ హాస్టల్స్‌లో కేర్ టేకర్లుగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 98 మంది మహిళా పోలీసులు, 124 మంది వీఆర్‌ఏలను నియమించాలని నిర్ణయించారు. త్వరలోనే వీరిని ఈ కేర్ టేకర్ పోస్టుల్లో నియమించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల సంరక్షణ కేర్ టేకర్లను నియమించనుంది. రాష్ట్రవ్యాప్తంగా కేర్ టేకర్లనుగా స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 98మహిళా పోలీసులు, 124మంది వీఆర్‌ఏలను నియమించాలని నిర్ణయించింది. ఈ కేర్ టేకర్ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తున్నారో ఇప్పటికే స్వర్ణ సచివాలయ అధికారులు బీసీ సంక్షేమశాఖ అధికారులకు నివేదిక పంపించారు. ప్రస్తుతం ఈ ఉద్యోగులంతా సర్ ప్రక్రియలో ఉన్నారు.. ఆ బాధ్యతలు ముగియగానే వసతి గృహాల్లో కేర్ టేకర్ విధుల్లో చేరనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 993 వసతి గృహాల్లో 85 వేల మంది విద్యార్థులు ఉంటున్నారు. వీటిలో 400కుపైగా హాస్టళ్లలో వార్డెన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వార్డెన్లకు రెండు, మూడు హాస్టళ్లకు ఇంఛార్జ్‌లుగా నియమించారు. ఈ సమస్యను గమనించిన ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా 222 మంది కేర్ టేకర్లను నియమించాలని నిర్ణయం తీసుకుంది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల మహిళా పోలీసులు, వీఆర్‌ఏలు వార్డెన్ విధుల్ని నిర్వహిస్తారు. వసతి గృహాల్లో రోజూ మూడు పూటల విద్యార్థులకు అందుబాటులో ఉటంటారు.. వారందిరి పరిరక్షణ బాధ్యతల్ని కేర్ టేకర్లుగా వీరే నిర్వర్తించనున్నారు.హాస్టళ్లలో విద్యార్థులకు చిన్న చిన్న ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాల్ని ప్రభుత్వం సమకూరుస్తోంది. హ్యాంగర్లు, డ్రైయింగ్ హ్యాంగర్లు, బాత్‌రూంలో అవసరమైన వస్తువుల్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని కోసం జిల్లా కలెక్టర్లకు రూ.4.95 కోట్ల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయి. అలాగే హాస్టల్స్‌లోకి దోమలు రాకుండా మస్కిటో ప్రూఫింగ్ ఏర్పాటు చేయిస్తోంది.. పారిశుద్ధ్య నిర్వహణకు శానిటేషన్ కిట్లు కూడా అందిస్తున్నారు. మొత్తం 16 జిల్లాలోని 130 హాస్టళ్ల పరిధిలో రూ.16.55 కోట్లు వెచ్చించి మరమ్మతులు చేయిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 164 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ఆదేశాలిచ్చింది. ఏపీపీఎస్సీ ద్వారా తొలిసారి అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేయనున్నారు. అకడమిక్ పనితీరు, ఉన్నత విద్యాభ్యాసం, సర్వీసు అనుభవం, గ్రాడ్యుయేషన్ తర్వాత సీనియారిటీ ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన నియామకాలు చేపడతారు. ఈ మేరకు వ్యవసాయశాఖ ఎక్స్‌అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు

## ఆరు లైన్లు రహదారి అడుగులు

**గుంటూరు, సెప్టెంబర్ 15, పెన్ పవర్:**
తెలుగు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన రహదారుల్లో నేషనల్ హైవే 65 ఒకటి. తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లే కీలకమార్గాల్లో ఒకటైన ఈ హైదరాబాద్- విజయవాడ మధ్య రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు కేంద్ర రహదారి, రవాణా శాఖ కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా ఎన్‌హెచ్-65 రహదారిని 6 వరుసలుగా విస్తరించేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించింది. ఈ విస్తరణ ప్రాజెక్టులో భాగంగా నల్గొండ జిల్లా పరిధిలోని 62.20 కిలోమీటర్ల నుంచి 126.800 కిమీ వరకు రహదారిని విస్తరించనున్నారు. ఇందుకోసం జాతీయ రహదారుల చట్టం-1956లోని సెక్షన్ 3ఏ(1) కింద కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్‌ను సైతం జారీ చేసింది.నేషనల్ హైవే 65 రోడ్డు విస్తరణ పనుల కోసం నల్గొండ జిల్లాలోని చిట్యాల, కట్టంగూర్, నార్కెట్‌పల్లి, నకిరేకల్, కేతేపల్లి మండలాల పరిధిలో భూసేకరణ చేయనున్నారు. వీటిలోని వెలిమినేడు, వట్టిమర్తి, చిట్యాల, నార్కెట్‌పల్లి, యల్లారెడ్డిగూడెం, చెరువుగట్టు, పామనగుండ్ల, దుగ్నేవల్లి, అయిటిపాముల, చందంపల్లి, నకిరేకల్, కొర్లపహాడ్, ఇనుపాముల గ్రామాల పరిధిలోని 70 సర్వే నంబర్ల నుంచి మొత్తం 6.32 హెక్టార్ల వ్యవసాయ, వ్యవసాయేతర భూములను ఈ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం సేకరించనుంది.ప్రభుత్వం జారీ చేసిన ఈ భూసేకరణ నోటిఫికేషన్‌పై ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు ఉన్న భూఉజమానులు లేదా సంబంధిత వ్యక్తులు 21 రోజుల్లోగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి (=ఖా)కి నివేదించుకోవాలని అందులో సూచించారు. వచ్చిన అభ్యంతరాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన తరువాత అధికారులు ల్యాండ్ అక్విజిషన్ ప్రాజెక్టుకు సంబంధించిన తుది నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారని తెలుస్తోంది. హైదరాబాద్- విజయవాడ రూట్ 6 లేన్లుగా విస్తరిస్తే ముఖ్యంగా పండుగ సమయాల్లో ఏర్పడే భారీ రద్దీని కొంతమేర నియంత్రించే అవకాశం ఉంటుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి ఒక్క యాడ్‌కే రూ.2 కోట్లు.. అసలు కథ ఇదే!



భారత క్రికెట్‌లో ఓ యువ ఆటగాడు ఒక్కసారిగా సంచలనంగా మారితే.. అతని ఆటతో పాటు అతడి మార్కెట్ విలువ కూడా అమాంతం పెరుగుతుంది. ఇప్పుడు అలాంటి క్రేజ్‌నే సొంతం చేసుకున్నాడు 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ. ఐపీఎల్‌లో తనదైన ముద్ర వేసిన ఈ కుర్ర క్రికెటర్ పేరు ఇప్పుడు మైదానానికే పరిమితం కాలేదు. మీడియా, సోషల్ మీడియా, బ్రాండ్ల దృష్టి కూడా అతడిపై పడింది.

**రూ.1.5-2 కోట్ల మార్కెట్ విలువ.. అంటే ఏంటి?**

ప్రైవేట్ సంస్థలు రూపొందించిన కొన్ని మార్కెట్ అంచనాల ప్రకారం వైభవ్ సూర్యవంశీకి ప్రస్తుతం సుమారు రూ.1.5 కోట్ల నుంచి రూ.2 కోట్ల వరకు మార్కెట్ విలువ ఉందని చెబుతున్నారు. అయితే ఇక్కడ ఓ ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి. ఇది వైభవ్ ప్రస్తుతం సంపాదిస్తున్న జీతం కాదు. అతడి బ్యాంక్ ఖాతాలో రోజుకు రూ.1.5-2 కోట్లు జమ అవుతున్నాయని కూడా దీని అర్థం కాదు. ఈ సంఖ్య అతడి బ్రాండ్ ఇమేజ్, మార్కెట్ డిమాండ్, ఇమేజ్ రైట్స్, ప్రకటనల సామర్థ్యం వంటి అంశాలను ఆధారంగా చేసుకున్న అంచనా మాత్రమే.

**ఒక్క యాడ్ ఫిల్మ్‌కు రూ.1.5-2 కోట్లు?**

వైభవ్‌కు పెరుగుతున్న పాపులారిటీ కారణంగా అతడు ఒక ప్రకటన లేదా ఎండార్స్‌మెంట్ కోసం రూ.1.5 కోట్ల నుంచి రూ.2 కోట్ల వరకు ఛార్జ్ చేసే స్థాయికి చేరుకున్నాడనే ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు ఈ స్థాయి మార్కెట్ డిమాండ్ అతడికి లేదు. కానీ ఐపీఎల్‌లో మెరుపు ప్రదర్శనలతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా గుర్తింపు రావడంతో పరిస్థితి మారిపోయింది. అంటే.. 15 ఏళ్ల క్రికెటర్‌కు వచ్చిన అసలు మార్పు కేవలం పరుగులు, రికార్డుల్లోనే కాదు. అతడి బ్రాండ్ విలువలోనూ భారీగా కనిపిస్తోంది.

**ఐపీఎల్ ఒక యువ క్రికెటర్ జీవితాన్ని ఎలా మార్చగలదో ఇదే ఉదాహరణ**

భారత క్రికెట్‌లో ఐపీఎల్ కేవలం టోర్నమెంట్ కాదు. యువ ఆటగాళ్లకు ఇది ఒక భారీ వేదిక. ఒక సీజన్‌లోనే దేశవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానుల దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంటుంది. వైభవ్ విషయంలోనూ అదే జరిగింది. అతడి ఆటకు వచ్చిన మీడియా కవరేజ్, సోషల్ మీడియా చర్చలు, అభిమానుల్లో పెరిగిన ఆసక్తి.. ఇవన్నీ కలిపి అతడిని యువ క్రికెటర్లలో ప్రత్యేకమైన బ్రాండ్‌గా నిలబెట్టాయి. ఇక క్రికెట్‌లో స్టార్‌డమ్ ఎంత వేగంగా వస్తుందో.. అదే స్థాయిలో మార్కెట్ విలువ కూడా మారిపోతుంది. అందుకే ప్రస్తుతం వైభవ్‌పై బ్రాండ్లు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది.

**చదువుకంటే క్రికెట్‌కే ప్రాధాన్యం**

వైభవ్ క్రికెట్‌పై ఉన్న నిబద్ధతకు మరో ఉదాహరణగా అతడు 10వ తరగతి పరీక్షలను కూడా వదులుకుని క్రికెట్‌పై దృష్టి పెట్టిన విషయం ప్రస్తావనకు వస్తోంది. చిన్న వయసులోనే ప్రొఫెషనల్ క్రికెట్‌పై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టడం అతడి కెరీర్‌లో కీలక నిర్ణయంగా మారింది. ఇప్పుడు అదే నిర్ణయం అతడిని దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చింది. అయితే ఇలాంటి వయసులో వచ్చే భారీ గుర్తింపు, ఆర్థిక అవకాశాలతో పాటు ఒత్తిడి కూడా పెరుగుతుంది. అందుకే వైభవ్‌కు ముందున్న సవాలు కేవలం మరిన్ని పరుగులు చేయడం మాత్రమే కాదు.. ఈ అంచనాలను తట్టుకుని స్థిరంగా రాణించడం కూడా.

**రూ.2 కోట్ల కథ కంటే ముఖ్యమైనది..**

వైభవ్ సూర్యవంశీకి ఒక్కో ప్రకటనకు రూ.1.5-2 కోట్లు వస్తున్నాయన్న వార్త ఆసక్తికరంగా ఉన్నప్పటికీ, దానిని అతడి నిర్ధారిత రోజువారీ ఆదాయంగా చూడటం సరికాదు. అసలు ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. కేవలం 15 ఏళ్ల వయసులోనే అతడి పేరు క్రికెట్ మార్కెట్‌లో ఒక విలువైన బ్రాండ్‌గా మారడం. నిన్నటి వరకు భవిష్యత్తు స్టార్‌గా కనిపించిన వైభవ్.. ఇప్పుడు ఇప్పటికే భారీ బ్రాండ్ డిమాండ్ ఉన్న యువ క్రికెటర్‌గా మారాడు. రాబోయే సీజన్లలో అతడి ఆట ఇదే స్థాయిలో కొనసాగితే, ఈ మార్కెట్ విలువ మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే.. వైభవ్ సంపాదిస్తున్న మొత్తం ఎంత అన్నదానికంటే 15 ఏళ్లకే అతడి పేరు ఎంత విలువైన బ్రాండ్‌గా మారిందన్నదే ఇప్పుడు అసలు చర్చ.

# వొడాఫోన్ కు మరో షాక్ తగలనుందా?




మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా ఐడియా వొడాఫోన్ తాజా పరిస్థితి. ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో కిందా మీదా పడుతూ.. తనకున్న చందాదారుల్ని కాపాడుకోవటానికి నానా తిప్పలు పడుతున్న సదరు టెలికాం సంస్థపై దేశంలోనే అగ్రగామి టెలికం సంస్థలైన జియో, ఎయిర్ టెల్ లు తీవ్ర ఆరోపణలు చేయటమే కాదు.. ట్రాయ్ (భారత టెలికాం నియంత్రణ సంస్థ) కు ఫిర్యాదు చేశారు. ఇంతకూ వొడాఫోన్ మీద చేసిన ఫిర్యాదు ఏంటి? దాని పర్యవసానాలు ఎలా ఉంటాయి? ఈ విషయంలో వొడాఫోన్ వాదన ఏంటి? లాంటి అంశాల్లోకి వెళితే..

మొబైల్ నంబర్ పోర్టబిలిటీ నిబంధనల్ని ఉల్లంఘిస్తూ.. అనైతిక పద్దతులకు ఐడియా వొడాఫోన్ పాల్పడుతుందని పేర్కొంటూ జియో.. ఎయిర్ టెల్ ఫిర్యాదు చేశాయి. ప్రత్యర్థి నెట్ వర్క్ ల ఎగ్జిక్యూటివ్ లు మాదిరిగా కొందరు నటిస్తూ తమ కస్టమర్లకు ఫోన్ చేసి.. త్వరలో టారిఫ్ ధరలు భారీగా పెరగబోతున్నాయి.. మీ ప్లాన్ మారుతుందని చెప్పి తప్పుడు సమాచారం ఇస్తున్నట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నట్లుగా వార్తలు వెలువడ్డాయి. ఇలాంటి కాల్స్ వచ్చిన కాసేపటికే వొడాఫోన్ ప్రతినిధులు అదే కస్టమర్లకు ఫోన్ చేసి తమ నెట్ వర్క్ లోకి మారాలని.. పోర్టు చేసుకుంటే ఛార్జీల భారం ఉండదని చెబుతున్నట్లుగా ఆరోపించారు.కస్టమర్లు వేరే నెట వర్క్ లోకి మారేందుకు 1900 నంబర్ కు పంపే యునిక్ పోర్టింగ్ కోడ్ ఎస్ఎంఎస్ లను వొడాఫోన్ ఐడియా కొన్ని సర్కిళ్లలో ఉద్దేశపూర్వకంగా నిరోధిస్తుందని.. ఇది నిబందనలకు విరుద్ధంగా పేరకొన్నారు. అంతేకాదు.. వేరే నెట్ వర్క్ నుంచి తమ నెట్ వర్క్ లోకి పోర్టు అయ్యే వినియోగదారులను ఆకర్షించేందుకు తక్కువ ధరలకే పోస్ట్ పెయిడ్ ప్లాన్ లను.. డిస్కౌంట్లను ప్రచారం చేయటం కూడా రూల్స్ కు విరుద్ధమని ట్రాయ్ కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.దీనిపై ట్రాయ ఛైర్మన్ అనిల్ కుమార్ స్పందిస్తూ.. టెలికాం ఆపరేటర్ల మధ్య ఈ తరహా ఫిర్యాదు రావటం సహజమని.. తమకు అందిన ఫిర్యాదును.. అందుకు తగ్గ ఆధారాల్ని ట్రాయ్ నిశితంగా పరిశీలిస్తుందని.. తదుపరి చర్యల కోసం విచారణ జరుపుతున్నట్లుగా పేర్కొన్నారు. తమపై వచ్చిన ఆరోపణల్ని వొడాఫోన్ ఐడియా ఖండించింది. తాము నిబంధనలకు లోబడే వ్యాపారం చేస్తున్నట్లుగా పేర్కొంది. తాము ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడలేదని.. ఆరోగ్య పోటీని తాము విశ్వసిస్తున్నట్లుగా పేర్కొంది. ఇప్పటికే వొడాఫోన్ ఐడియా తీవ్రమైన ఆర్థిక సమస్యల్లో చిక్కుకొని ఉంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన సుమారు రూ.66వేల కోట్లకు పైనే రుణం ఉంది. ఇటీవల ప్రభుత్వం కొంత ఉపశమనం కలిగించినప్పటికీ కొండలాంటి అప్పు భారం ఆ సంస్థను వెంటాడుతోంది. ఇలాంటి వేళ ఆ సంస్థపై వచ్చిన ఫిర్యాదులో నిజం ఉందని తేలితే మాత్రం.. వొడాఫోన్ కు మరిన్నిచిక్కులు ఖాయం. మరేం జరగుతుందో చూడాలి.

# స్టేజీపై లైవ్ లో ఉండగా ఎన్వీడియా సీఈవోకు ట్రంప్ ఫోన్.. ఊహించని ట్విస్ట్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన స్పష్టమైన వైఖరిని వెల్లడించారు. భవిష్యత్తులో ఏఐ వల్ల మనుషులకు ముప్పు వాటిల్లుతుందని.. రోబోలు ప్రపంచాన్ని స్వాధీనం చేసుకుంటాయనే ప్రచారాన్ని ఆయన పూర్తిగా తోసిపుచ్చారు. ఏఐ నియంత్రణ పేరుతో అభివృద్ధిని నెమ్మదింపజేస్తే అమెరికా తీవ్రంగా నష్టపోతుందని.. దాని ద్వారా ప్రత్యర్థి దేశమైన చైనానే ఎక్కువగా లాభపడుతుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.లాస్ ఏంజెల్స్‌లో నిర్వహించిన 'ఆల్ ఇన్ సమ్మిట్' సదస్సులో ఈ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ వేదికపై ప్రసంగిస్తుండగా ఊహించని విధంగా ట్రంప్ నుంచి ఆయనకు ఫోన్ వచ్చింది. హువాంగ్ ఆ కాల్‌ను స్వీకరించి స్పీకర్ ఆన్ చేయడంతో ట్రంప్ నేరుగా వేదికపై ఉన్న ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రాసెసర్లను డిజైన్ చేసే హువాంగ్ ఫోన్‌లో స్పీకర్ ఆన్ చేయడానికి కాస్త కంగారు పడటంపై ట్రంప్ సరదాగా చమత్కరించడంతో సదస్సులో నవ్వులు పూశాయి. అనంతరం ఏఐ భవిష్యత్తుపై మాట్లాడిన ట్రంప్.. సాంకేతికత భద్రతపై జరుగుతున్న చర్చలను ప్రస్తావించారు. ఏఐ మనుషుల నియంత్రణ దాటిపోతుందన్న భయాలను ఒక అబద్ధంగా ప్రచారంగా ఆయన అభివర్ణించారు. ఏఐ రేసులో ఎవరు విజయం సాధిస్తే వారే ప్రపంచాన్ని శాసిస్తారని.. భవిష్యత్తులో ఈ సాంకేతికత ఇంటర్నెట్ కంటే కూడా అత్యంత కీలకమైనదిగా మారనుందని స్పష్టం చేశారు. అమెరికా కంపెనీలు ఏఐ సాంకేతికతను వేగవంతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మౌలిక సదుపాయాల గురించి మాట్లాడుతూ డేటా సెంటర్ల ప్రాముఖ్యతను ట్రంప్ ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. రాబోయే 20 నుంచి 25 ఏళ్ల కాలంలో డేటా సెంటర్లు అనేవి కొత్త "చమురు"తో సమానమని.. ఇవి దేశానికి, కంపెనీలకు భారీ ఆర్థిక సంపదను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు. కొత్త డేటా సెంటర్ల నిర్మాణాన్ని అడ్డుకోవడం వల్ల అమెరికా తన ప్రత్యర్థులకు స్వయంగా అవకాశం ఇచ్చినట్లవుతుందని అన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలకు ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఏఐ సాంకేతికత కేవలం కొన్ని బహుళజాతి టెక్ దిగ్గజాలకే పరిమితం కాకుండా ప్రతీ రంగానికి, ప్రతీ పౌరుడికి ప్రయోజనం చేకూరేలా ఎన్విడియా నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏఐ మోడళ్లను నడపడానికి ఎన్విడియా తయారీ చిప్‌లు అత్యంత కీలకంగా మారిన నేపథ్యంలో లైవ్ వేదికపై జరిగిన ఈ సంభాషణ అంతర్జాతీయ ప్రాధాన్యతను సంతరించుకుంది.

# లేఆఫ్స్ కలకలం.. ఒరాకిల్‌లో ఉద్యోగుల గుండెకోత.. "ఈరోజే మీ చివరి పని రోజు" అంటూ వైరలవుతున్న ఈమెయిల్




రాత్రికి రాత్రే జీవితాలు మారిపోవడం అంటే ఇదేనేమో.. ఐటీ ఉద్యోగం సాధించి.. ఎన్నో ఆశలతో ఒరాకిల్ వంటి ప్రతిష్టాత్మక బహుళజాతి సంస్థలో అడుగుపెట్టిన వేలాది మంది ఉద్యోగుల కలలు ఒక్కసారిగా కల్లలయ్యాయి. ఇటీవల టెక్ రంగాన్ని కుదేల్ చేస్తున్న లేఆఫ్స్ పరంపరలో ఇప్పుడు ఒరాకిల్ ఉద్యోగులు బలికావలసి వస్తోంది. సంస్థ నుంచి వచ్చిన ఒక్క ఇమెయిల్ వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చేసింది.

**గుండె పగిలే నిజం.. ఆ ఒక్క మెయిల్‌తో జీవితం తలకిందులు**

సోషల్ మీడియాలో ప్రస్తుతం హల్ చల్ చేస్తున్న ఒరాకిల్ ఫేర్‌వెల్ ఈమెయిల్.. ఉద్యోగుల మనస్సులను తీవ్రంగా గాయపరుస్తోంది. ఆ మెయిల్‌లో ఉన్న "ఈరోజే మీ చివరి పని రోజు" అనే కొన్ని పదాలు.. ఎంతోమంది కుటుంబాల కొండంత ఆశలపై నీళ్లు చల్లాయి. సంస్థ అనుసరిస్తున్న నూతన వ్యాపార విధానాలు, విస్తృత స్థాయి పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా మీ పాత్రను తొలగిస్తున్నామంటూ కంపెనీ పంపిన ఆ సందేశం చదివిన ప్రతి ఒక్కరి కళ్లు చెమరుస్తున్నాయి. ఇన్నాళ్లూ రాత్రింబవళ్లు కంపెనీ పురోగతి కోసం శ్రమించిన ఉద్యోగులకు.. కనీసం కోలుకునే సమయం కూడా ఇవ్వకుండా ఒక్క రోజులోనే వీడ్కోలు పలకడం ఐటీ వర్గాల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది.

**క్షణాల్లో ఊడిపోయిన యాక్సెస్.. కఠిన నిబంధనలు**

ఈ లేఆఫ్ మెయిల్‌లో మరో కఠోరమైన నిజం ఉద్యోగులను మానసికంగా కోలుకోలేని దెబ్బతీసింది. ఇన్నాళ్లూ తమ సొంత ఇంటిలా భావించిన సిస్టమ్స్, ఈమెయిల్, క్లౌడ్ ఫైల్స్, వాయిస్‌మెయిల్‌లకు సంబంధించిన యాక్సెస్‌ను తక్షణమే నిలిపివేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. మెయిల్ చదివిన కొన్ని క్షణాల్లోనే సిస్టమ్‌లు లాగ్ ఆఫ్ అయిపోవడం, సహచర ఉద్యోగులకు కనీసం మనస్ఫూర్తిగా వీడ్కోలు చెప్పుకునే అవకాశం కూడా లేకపోవడం అత్యంత బాధాకరం. పైగా కంపెనీ డేటాను లేదా రహస్య సమాచారాన్ని వ్యక్తిగత మెయిల్స్‌కు పంపుకోకూడదంటూ జారీ చేసిన హెచ్చరికలు వారిని మరింత కుంగదీస్తున్నాయి.

**అంధకారంలో భవిష్యత్తు.. ఎంతమందిపై ఈ ప్రభావం?**

సివిల్ సర్వీసెస్ స్థాయిలో కష్టపడి ఐటీలోకి వచ్చిన యువత, ఇళ్ల రుణాలు, పిల్లల చదువులు, ఇతర కుటుంబ బాధ్యతలతో సతమతమవుతున్న ఈ సమయంలో ఈ తొలగింపులు పెద్ద పిడుగుపాటులా మారాయి. కంపెనీ అందించే సెవెరెన్స్ ప్యాకేజీ తాత్కాలికంగా కొంత ఊరటనిచ్చినా.. ముమ్మందు రోజుల్లో ఉద్యోగం దొరుకుతుందా లేదా అన్న భయం ప్రతి ఒక్కరినీ వెంటాడుతోంది.

ఈ విడతలో దాదాపు డబుల్ డిజిట్ శాతంలో ఉద్యోగులను తొలగించవచ్చనే అంచనాలు టెక్ రంగాన్ని మరింత భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ టెక్నాలజీ వైపు కంపెనీలు అడుగులు వేస్తూ వ్యయ నియంత్రణ పేరుతో నిబద్ధతతో పనిచేసిన మానవ వనరులను ఇలా అర్ధాంతరంగా రోడ్డుపై పడేయడం ఐటీ సంస్కృతిలోని దారుణమైన కోణాన్ని ఆవిష్కరిస్తోంది. ఒరాకిల్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎంతమంది జీవితాలు చీకట్లోకి నెట్టబడ్డాయో తెలియని పరిస్థితి నెలకొంది.

# 12 ఏళ్ల సేవ.. చివరికి లాగిన్ ఎర్రర్‌తో ఉద్యోగం ఊడింది.. కార్పొరేట్ ఉద్యోగి కన్నీటి గాథ!

కంటికి రెప్పలా కాపాడుకున్న ఉద్యోగం.. పండుగలూ పబ్బాలూ మరచిపోయి ధారపోసిన సమయం.. చివరికి ఆసుపత్రి బెడ్‌పై భార్య కొట్టుమిట్టాడుతున్నా పక్కనే ఉండి ఓదార్చలేని ఆవేదన.. ఇవన్నీ ఒక వైపు అయితే వీటన్నింటికీ ప్రతిఫలంగా లభించింది మాత్రం అమానుషమైన ఒక నిశ్శబ్దం.. 12 ఏళ్ల పాటు ఒకే సంస్థను తన సొంత ఇల్లులా భావించి.. రాత్రింబవళు చెమటోడ్చిన ఒక ఉద్యోగికి కార్పొరేట్ ప్రపంచం ఇచ్చిన విడ్కోలు కానుక ఏంటో తెలుసా? ఒక్క లాగిన్ ఎర్రర్..అవును.. లాగిన్ కాలేకపోవడంతోనే తను రోడ్డున పడ్డాననే పచ్చి నిజం ఆ ఉద్యోగికి అర్థమైంది. హోలీ రంగులు, దీపావళి వెలుగులు, రాఖీ బంధాలు.. వీటన్నింటికీ దూరంగా ఉంటూ సిస్టమ్ స్క్రీన్ ముందే తన జీవితాన్ని గడిపేశాడు. చివరికి తన ఆరోగ్యం క్షీణించిపోతున్నా పట్టించుకోలేదు. సంస్థ ప్రయోజనాలే తన ఊపిరిగా బతికాడు. కానీ ఒక ఉదయం ఎప్పటిలాగే పనిలోకి దిగుదామని సిస్టమ్ ఆన్ చేస్తే "యాక్సెస్ డినైడ్" అని పడింది. 12 ఏళ్ల సుదీర్ఘ బంధానికి త్యాగాలకు కంపెనీ చెప్పిన ముగింపు ఇదే. ముందస్తు సమాచారం లేదు.. కనీస మానవత్వంతో కూడిన పిలుపు లేదు.ఈ సంఘటన ప్రతి కార్పొరేట్ ఉద్యోగి గుండెనూ పిండేస్తోంది. సంస్థ విజయం కోసం మన నిద్రను, ఆరోగ్యాన్ని, కడకు మన కుటుంబ సంతోషాలను బలి ఇస్తున్నాం. కానీ రేపు కంపెనీకి అవసరం తీరిపోయాక లేదా పరిస్థితులు మారాక.. మనం వారికి కేవలం ఒక 'ఎంప్లాయ్ ఐడీ' మాత్రమే తప్ప మరొకటి కాదనే చేదు నిజాన్ని ఈ ఉదంతం కళ్లకు కడుతోంది. ఉద్యోగంలో నిబద్ధత ఉండాలి.. కానీ అది మన జీవితాన్నే మింగేసేంత కాకూడదు. కంపెనీకి మీరు ఒక రీప్లేస్ చేయగల ఉద్యోగి మాత్రమే కావచ్చు, కానీ మీ కుటుంబానికి మాత్రం మీరే సర్వస్వం.గుర్తుంచుకోండి... మీ ఆరోగ్యం క్షీణిస్తే ఏ కంపెనీ వచ్చి తిరిగోవ్వదు. మీరు వదిలేసిన కుటుంబ సమయం మళ్లీ తిరిగి రాదు. కెరీర్ అనేది జీవితంలో ఒక భాగం మాత్రమే.. అదే పూర్తి జీవితం కాదు. ఈ వైరల్ కథనం మనందరికీ ఇస్తున్న హెచ్చరిక ఒకటే.. కార్పొరేట్ ఉద్యోగం కోసం మీ జీవితాన్ని, కంటిపాపలాంటి కుటుంబాన్ని త్యాగం చేయకండి. ఎందుకంటే మీరు ఇచ్చే అంకితభావానికి అదే స్థాయిలో సంస్థ నుండి భరోసా లభిస్తుందనుకోవడం అమాయకత్వమే అవుతుంది..



మన నగరాలు పేరు గొప్ప.. ఊరు దిబ్బేనా! ఆకాశహర్మ్యాల మెరుపు, భారీ మాల్స్ ఆర్భాటం, స్మార్ట్ సిటీల ప్రచారం వెనుక దాగివున్న చేదునిజం –మౌలిక వసతులు కుప్పకూలే స్థితికి చేరాయి, పట్టించుకునే వారూ కరవయ్యారు. రోడ్లు పగుళ్లు.. డ్రైనేజీలు పొంగిపొర్లు.. వరదలు మామూలే.. విచ్చలవిడిగా అనధికార కాలనీల విస్తరణ.. ప్రాణాలు తీస్తున్న కాలుష్యం.. విద్యుత్, నీటి సరఫరా అనిశ్చితం.. ప్రాణాలు కబళిస్తున్న మ్యాన్‌హోళ్లు, గుంతలు. ఇదీ సాధారణ పౌరుడు నగరంలో నిత్యం ఎదుర్కొనే పీడకల. ఇటీవల దిల్లీలోని సత్య నికేతన్‌లో ఐదంతస్తుల పీజీ హాస్టల్ భవనం కూలిపోవడం ఈ దుస్థితికి భయంకరమైన నిదర్శనం! నిర్మాణపరమైన లోపాలు, అనధికార మార్పులు, పర్యవేక్షక అధికారుల నేరపూరిత నిర్లక్ష్యం ఈ దుర్ఘటనకు కారణమన్నది ప్రాథమిక నివేదిక. విషాదమేమిటంటే, దిల్లీ ఒక్కచోటే లక్షలాది విద్యార్థులు ఇలాంటి పీజీల్లోనే నివసిస్తున్నారు. యువతను గొప్పగా పొగుడుకుంటాం. అదే సమయంలో నిర్లక్ష్యపు చావులకు వదిలేస్తున్నాం. ఈ వైఫల్యాలు కేవలం మహానగరాలకే కాదు, ద్వితీయ, తృతీయశ్రేణి నగరాలు వేగంగా పట్టణీకరణ చెందుతున్నా, పూర్తిగా అస్తవ్యస్తంగా సాగుతోంది. ఈ పరివర్తనను ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రణాళికా సంస్థలు, సాంకేతిక సిబ్బంది, ఆర్థిక వనరులు లేకుండానే మార్పు జరుగుతోంది.

అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే భారత్‌లో పట్టణీకరణ కనిష్ట స్థాయిలో ఉన్నప్పటికీ.. మనం ఇంత దయనీయ స్థితిలో ఉండటం విడ్డూరం. ప్రపంచ బ్యాంక్ గణాంకాల ప్రకారం, 2025లో భారత్ జనాభాలో 35.7 శాతం మాత్రమే పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. దీనితో పోలిస్తే చైనాలో ఇది ఇప్పటికే 66.3 శాతానికి చేరుకుంది. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఈ వ్యత్యాసం మరింత స్పష్టం. అమెరికాలో సుమారు 80 శాతం, కెనడాలో 82 శాతం, జర్మనీలో 78 శాతం, బ్రిటన్‌లో 85 శాతం పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ప్రధానాంశం ఏమిటంటే, చైనా, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో పట్టణీకరణ తక్కువగా ఉన్నప్పటికీ, మౌలిక వసతులు మాత్రం అస్తవ్యస్తం. దీంతో భారత్ చిత్రమైన సవాలు ఎదుర్కొంటోంది. మనకు తక్కువస్థాయి పట్టణీకరణ ఉన్నప్పటికీ, అత్యధిక సంఖ్యలో పట్టణ జనాభా ఉంది. కేవలం 36 శాతం పట్టణీకరణ వద్దే, ఇది వందల మిలియన్ల మంది పట్టణాలు, నగరాల్లో నివసిస్తున్నారని అర్థం. ఈ నిష్పత్తి భవిష్యత్తులో మరింత పెరగనుంది. దేశం పూర్తిస్థాయి పట్టణ ప్రధానంగా మారకముందే, ఈ పరివర్తనను నిర్వహించగల సమర్థమైన సంస్థలను నిర్మించుకునేందుకు మనకు ఇంకా సమయం ఉంది. విఫలమైతే, నేటి గుంతలు, పొంగిపొర్లే డ్రైనేజీలు రేపటి వ్యవస్థాగత సంక్షోభం కాకపోవు. భారీస్థాయిలో పట్టణీకరణ జరిగినప్పుడు రవాణా, నీరు, మురుగునీటి పారుదల, గృహనిర్మాణం, వ్యర్థాల నిర్వహణ, పురపాలక పాలనలో భారీ పెట్టుబడులు అవసరమవున్నది చైనా అనుభవం. విధానపరమైన నిర్లక్ష్యంతో పాటు, విస్తృతంగా, నిరంతరాయంగా కొనసాగుతున్న అవినీతే మన నగరాల దుస్థితికి మూలకారణం. పురపాలక అధికారులు, పోలీసులు, కాంట్రాక్టర్లు, రాజకీయ వర్గం వరకు విస్తరించిన దాదాపు సంస్థాగతీకరించిన లంచాల గొలుసు ఇప్పుడు ఒక

## కూలుతున్న నగరాలు!

వాస్తవికతగా మారింది. మనకున్న పౌర అసమానత వ్యవస్థలో, శక్తిమంతులు లుటియెన్స్ దిల్లీవంటి జాగ్రత్తగా అల్లారుముద్దుగా చూసుకునే ప్రాంతాల్లో నివసిస్తారు. డబ్బున్నవారు క్రమంగా గేటెడ్ కమ్యూనిటీలు, విలాసవంతమైన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లలో నివసిస్తున్నారు. వారు ప్రైవేట్ భద్రత, జనరేటర్లు, నీటి ట్యాంకర్లు, హౌస్‌కీపింగ్, వ్యర్థాల నిర్వహణ ద్వారా ప్రభుత్వ మౌలిక వసతుల లోపాన్ని భర్తీ చేసుకోగలరు. అంటే, వారు పురపాలక వైఫల్యంనుంచి రక్షణను కొనుక్కోగలరు. ఈ అధికార, ధన సంపన్న వర్గానికి వెలుపల ఉన్న అత్యధిక సాధారణ ప్రజలే దీని నిజమైన బాధితులు.

మనం తరచుగా 'స్మార్ట్ సిటీస్ మిషన్', డిజిటల్ పాలన, కృత్రిమ మేధ గురించి మాట్లాడుతుంటాం. కానీ అత్యంత ప్రాథమిక పౌర వ్యవస్థలే పనిచేయని నగరాన్ని 'స్మార్ట్' అని పిలవడంలో విచిత్రమైన అసంబద్ధత దాగివుంది. ఒక పిల్లవాడు బడికి నడిచి వెళ్లేందుకు సురక్షితమైన కాలిబాట లేని నగరపు తెలివితేటలు ఏమిటి? ఒక పౌరుడు మూతలేని మ్యాన్‌హోల్‌లో పడిపోయే నగరపు నైపుణ్యమేమిటి? సాంకేతికత పురపాలక సామర్థ్యానికి ప్రత్యామ్నాయం కాలేదు. ప్రాథమిక సేవలు అంచనా వేయదగిన రీతిలో పనిచేసే నగరమే నిజమైన స్మార్ట్ సిటీ. మన నగరాలను మరింత నివాసయోగ్యంగా మార్చాలంటే, –మొదటి సంస్కరణ ఆర్థికపరమైనది కావాలి. కఠినమైన ఆర్థిక భద్రతా చర్యలకు లోబడి, మౌలిక వసతుల కోసం దీర్ఘకాలిక రుణాలు తీసుకునే వెసులుబాటు పురపాలక సంస్థలకు ఇవ్వాలి. రెండోది.. జీఐఎస్ మ్యాపింగ్, పారదర్శక విలువ నిర్ధారణ ద్వారా ఆస్తి పన్ను వ్యవస్థను ఆధునీకరించాలి. మూడోది.. స్వతంత్ర పురపాలక ఆడిట్లతో స్పష్టమైన జవాబుదారీతనం అవసరం. ప్రతి ప్రధాన పురపాలక ఆస్తికి డిజిటల్ గుర్తింపు ఉండాలి. నాలుగోది, వ్యవస్థను హేతుబద్ధీకరించాలి. పురపాలక సంస్థలు, అభివృద్ధి అథారిటీలు, నీటి బోర్డులు, రవాణా సంస్థల మధ్య బాధ్యత విభజించబడి జవాబుదారీతనం పలచబడకూడదు. ఐదోది, అత్యంత ముఖ్యమైనది.. సంక్షిప్త శిక్షలు, పారదర్శకత ద్వారా అవినీతిని ఎదుర్కోవాలి. టెండర్లు, కాంట్రాక్టులు, తనిఖీ నివేదికలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండాలి. అయితే పౌరుల నిర్లిప్తత మారనంత వరకు ఏదీ మారదు. చాలాకాలంగా, ప్రతి దురాగతానికీ కొంత ప్రజాగ్రహం వ్యక్తమవుతుందని, ఆ తర్వాత సంక్షోభం సద్దుమణుగుతుందని వ్యవస్థ నిర్లక్ష్యంగా భావిస్తూ వచ్చింది. ఈ నిర్లక్ష్యపూరిత, అవినీతిగ్రస్త వ్యవస్థ మారాలంటే, పౌరులు తామంతట తాముగా సంఘటితమై జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసి, "ఇక చాలు" అని గట్టిగా చెప్పినప్పుడే మార్పు సాధ్యమవుతుంది.

భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ప్రపంచ వేదికపై తనను తాను నిరూపించుకోవాలని చూస్తున్న తరుణంలో, తన నగరాల్లో ప్రాథమిక సేవలను కూడా అందించలేని స్థితిలో ఉండటం ఒక పెద్ద వైరుధ్యం. ఈ వైరుధ్యాన్ని అధిగమించడానికి రాజకీయ సంకల్పం, పరిపాలనా సామర్థ్యం, పౌర భాగస్వామ్యం మూడూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే రేపటి తరాలు మరింత దారుణమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి రాక తప్పదు!

## పనికొచ్చే పలుకు



## వినయమే.. మీ విజయం!

వ్యాపార రంగంలో వేగంగా ఎదగాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ వేగవంతమైన ఎదుగుదలకు కావాల్సిన అసలైన పునాది ఏమిటో తెలుసుకోరు. తెలివితేటలు, పెట్టుబడి, కష్టపడే తత్వం ఎంత ముఖ్యమో, వినయంతో నడుచుకోవడమూ అంతే ముఖ్యం. ఇతరులను కించపరిచే అలవాటుంటే, ఎంత గొప్ప వ్యాపార వ్యూహమున్నా.. అది సున్నా. ఎందుకంటే వ్యాపారం కేవలం లావాదేవీలతో కూడినది కాదు.. అది మనుషులతో కూడిన సంబంధం. ఎవరినైనా ఎగతాళి చేసి మాట్లాడితే, ఆ క్షణంలో మీకు ఒక చిన్న సంతృప్తి దొరకవచ్చు గానీ, దీర్ఘకాలంలో ఒంటరిగా మిగిలిపోతారు.

వ్యాపారంలో విజయం సాధించాలంటే కొత్త ఆలోచనలు, సలహాలు, భిన్న దృక్కోణాలు అవసరం. ఇవి ఒక్కరి తలలో నుంచే పుట్టవు. ఉద్యోగులు, సహోద్యోగులు, భాగస్వాములు, కస్టమర్లు అందరి నుంచీ వస్తాయి. కానీ మీరు ఎవరినైనా కించపరిచే స్వభావం కలిగి ఉంటే, ఎవరూ మీతో తమ ఆలోచనలను నిర్భయంగా పంచుకోరు. ఒక ఉద్యోగి తనకు తోచిన మంచి సలహా ఇవ్వాలనుకున్నా, "ఇది చెబితే నన్ను హేళన చేస్తారేమో" అనే భయం మనసులో మొలుచుకొస్తుంది. అలా భయంతో నోరు మూసుకున్న ప్రతి ఉద్యోగీ, అసలు మీ సంస్థకు రాగల ఒక గొప్ప ఆలోచనను దూరం చేస్తున్నట్టే. కాలక్రమేణా, మీ చుట్టూ ఉన్నవారంతా మౌనంగా ఉండటం అలవాటు చేసుకుంటారు. దీనివల్ల మీకు నిజమైన ఫీడ్‌బ్యాక్ ఎప్పుడూ అందదు, మీరు తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా మారతాయి.

ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం గమనించాలి.. వినయం బలహీనత కాదు. చాలామంది వినయాన్ని పిరికితనంగా, తక్కువతనంగా భావిస్తారు. కానీ నిజానికి వినయం శక్తివంతమైన నాయకత్వ లక్షణం. చరిత్రలో గొప్ప వ్యాపారవేత్తలను, నాయకులను పరిశీలిస్తే, వారు తమ విజయాల్లో అహంకారం చూపించకుండా, ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని గౌరవించిన వారేనని అర్థమవుతుంది. ఎందుకంటే వినయంగా ఉండేవారికి తమ పరిమితులు తెలుసు, తమకు తెలియని విషయాలు ఇంకా చాలా ఉన్నాయని వారు గుర్తిస్తారు. ఈ గుర్తింపే వారిని నిరంతరం నేర్చుకునేలా చేస్తుంది. అదే అహంకారంతో ఉండేవారు, తమకు అన్నీ తెలుసునన్న భ్రమలో ఉండి, కొత్త అవకాశాలను, కొత్త ఆలోచనలను కోల్పోతారు.

ఇతరులను ఎగతాళి చేసే అలవాటు వ్యక్తిగత సంబంధాలపైనే కాదు, వృత్తిపరమైన నెట్‌వర్క్‌పై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. వ్యాపార ప్రపంచం చాలా చిన్నది. ఈరోజు మీరు కించపరిచిన వ్యక్తి రేపు మీకు ఒక ముఖ్యమైన కస్టమర్‌గానో, భాగస్వామిగానో, లేదా పోటీ సంస్థలో నిర్ణయాధికారిగానో ఎదురుపడొచ్చు. ఒక్కసారి మీ గురించి "అహంకారి", "ఇతరులను చిన్నచూపు చూసేవాడు" అన్న పేరు స్థిరపడితే, అది మీ వ్యాపార అవకాశాలను నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది. మనుషులు తమను గౌరవించే వారితోనే వ్యాపారం చేయాలని కోరుకుంటారు, తమను తక్కువ చేసి చూసేవారితో కాదు. కాబట్టి దీర్ఘకాలంలో మీ ప్రవర్తనే మీ బ్రాండ్‌గా మారుతుంది.

చివరగా, ఇతరులను కించపరచడం మానేసి, వినయంతో నడుచుకోవడం అలవాటు చేసుకుంటే, మీ చుట్టూ ఒక సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. ప్రజలు మీతో నిర్భయంగా మాట్లాడతారు, కొత్త ఆలోచనలను స్వేచ్ఛగా పంచుకుంటారు, మీపై నమ్మకంతో పనిచేస్తారు. ఇదే మీ వ్యాపారానికి, మీ వృత్తిపరమైన ఎదుగుదలకు నిజమైన ఇంధనంగా మారుతుంది. కాబట్టి వేగంగా ఎదగాలనుకునే ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన సత్యం ఒక్కటే --- గొప్పతనం అంటే ఎత్తుకు ఎదగడం మాత్రమే కాదు, ఆ ఎత్తులో ఉన్నప్పుడు కూడా నేలపైనే నిలబడి ఉండటం. అదే నిజమైన వినయం, అదే నిజమైన నాయకత్వం.

# బ్రిక్స్ వేదికపై భారత్ చాతుర్యం

అంతర్జాతీయ రాజకీయాలు సంఘర్షణలతో నిండిన ఈ తరుణంలో రోజురోజుకూ ప్రాధాన్యం పెరుగుతున్న బ్రిక్స్ సదస్సుకు భారత్ అద్భుతమైన ఆతిథ్యాన్ని అందించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రెండు ప్రధాన యుద్ధాల్లో ఒకదానిలో బాధితురాలిగా, మరొక దానిలో ప్రమేయమున్న దేశంగా ఉన్న సభ్యదేశాలు ఒకే కూటమిలో ఉన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ తనదైన వ్యక్తిగత దౌత్యనీతి శైలితో ఈ అంతర్గత వైరుధ్యాలన్నింటినీ సాఫీగా సమన్వయం చేయగలిగారు. సెప్టెంబర్ 12–13 తేదీల్లో భారత్ మండపంలో జరిగిన 18వ శిఖరాగ్ర సదస్సులో, 11 సభ్యదేశాలు 140 అంశాలతో కూడిన సుదీర్ఘమైన న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఏకగ్రీవంగా ఆమోదించడం ఒక దౌత్యపరమైన విజయంగానే చూడాలి. 20 ఏళ్ల ప్రయాణంలో బ్రిక్స్ ఇప్పుడు గణనీయమైన ఆర్థిక, రాజకీయ ప్రభావాన్ని కలిగిన వేదికగా పరిణతి చెందింది. ఏ అగ్రరాజ్యం ఆర్థిక లేదా సైనిక శక్తినీ నేరుగా సవాలు చేయకుండానే తన ప్రభావాన్ని ఎలా వినియోగించుకోవాలో ఇది నేర్చుకుంది. ఈ డిక్లరేషన్‌లో 26 మంది ప్రాణాలు బలిగొన్న జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించడం, గాజాలో తక్షణ కాల్పుల విరమణ, రెండు దేశాల సిద్ధాంతానికి మద్దతు పలకడం, ఐక్యరాజ్య సమితిలో భారత్, బ్రెజిల్‌లకు విస్తృత పాత్ర కల్పించాలన్న డిమాండ్ వంటివి చోటుచేసుకున్నాయి. అయితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, ముఖ్యంగా తూర్పు దిశగా సాగే సముద్రమార్గాల ద్వారా చమురు, వాయువు, వస్తువుల స్వేచ్ఛా రవాణాపై ఆధారపడిన దేశాలను ప్రభావితం చేస్తున్న యుద్ధాలను ఖండించడంలో ఈ డిక్లరేషన్ అంత గట్టిగా ముందుకు వెళ్లలేకపోయింది. దీనికి కారణం రష్యా ఈ కూటమిలో ఒక కీలక సభ్యదేశంగా ఉండటం. 2022లో ఉక్రెయిన్‌పై దండయాత్ర చేసిన తర్వాత వ్లాదిమిర్ పుతిన్ తొలిసారిగా బ్రిక్స్ సదస్సుకు హాజరవడం కావచ్చు.




చైనా, భారత్, రష్యా వంటి దేశాలు ఈ కూటమిలో భాగంగా ఉండటంతో, చాలా నిర్ణయాత్మక ప్రక్రియల్లో ఇప్పటికీ పాశ్చాత్య దేశాల ఆధిపత్యం కొనసాగుతున్న ప్రపంచ వ్యవస్థపై, అలాగే వైట్‌హౌస్‌లో ప్రస్తుత అధినేత అవలంబిస్తున్న ఏకపక్ష సుంకాలు, ఆంక్షలు, ఇతర ఆధిపత్య సాధనాలపై ఒక విమర్శనాత్మక స్వరాన్ని వేదిక వినిపించగలిగింది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా విధించే ఏకపక్ష సుంకాలు, ద్వితీయ ఆర్థిక ఆంక్షలు, పర్యావరణ విధానం ముసుగులో అమలుచేసే రక్షణవాద చర్యలైన కార్బన్ సరిహద్దు సర్దుబాటు యంత్రాంగాలను బ్రిక్స్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదించని ఆంక్షలను కూడా కూటమి ఖండించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యక్షంగా సదస్సులో లేకపోయినా, రెండు రోజుల సదస్సు నుంచి వెలువడిన డిక్లరేషన్ ప్రస్తుత ప్రపంచ వ్యవస్థలోని లోపాలను, గ్లోబల్ సౌత్ దేశాలు దానిపై ఎందుకు అసంతృప్తిగా ఉన్నాయో చాటిచెప్పింది. అయితే కేవలం సైనిక శక్తి కోసమే కాకుండా, ఆర్థిక ప్రభావం కోసం కూడా ప్రపంచానికి అమెరికా అవసరం అనే వాస్తవాన్ని విస్మరించలేం. బ్రిక్స్ మొత్తం వాణిజ్య టర్నోవర్ 2025లో 8.95 ట్రిలియన్ డాలర్లకు చేరుకుని, గతంతో పోలిస్తే 4 శాతం వృద్ధి నమోదు చేసినప్పటికీ, కూటమి ప్రపంచ జనాభాలో 49.5 శాతం, జీడీపీలో 40 శాతం, వాణిజ్యంలో 26 శాతం వాటాను కలిగి ఉన్నప్పటికీ, ఈ సదస్సు ఒక ఉమ్మడి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్నిగానీ, ఉమ్మడి కరెన్సీనిగానీ ఏర్పాటు చేయలేకపోయింది. ఇది కూటమి ఆచరణాత్మక పరిమితులను కూడా బహిర్గతం చేసింది.

ఈ సదస్సులో అత్యంత ఆసక్తికరమైన పరిణామం మాత్రం భారత్–చైనా ద్వైపాక్షిక సంబంధాల్లో కనిపించిన స్వల్ప మెరుగుదల. ఏడేళ్ల తర్వాత జరిగిన అత్యున్నతస్థాయి భేటీలో, భారత్–చైనా భాగస్వాములేగానీ ప్రత్యర్థులు కాదని, ద్వైపాక్షిక వాణిజ్యం కొత్త శిఖరాలకు చేరుకుందని షీ జిన్‌పింగ్ వ్యాఖ్యానించగా, ప్రస్తుత సరిహద్దు ఒప్పందాలను గౌరవించాల్సిన అవసరాన్ని మోదీ నొక్కిచెప్పారు. సరిహద్దు వివాదానికి న్యాయబద్ధమైన, హేతుబద్ధమైన, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం సాధించేందుకు కట్టుబడి ఉన్నామని ఇరు నేతలు ప్రకటించడం విశేషం. గత కొన్నేళ్లుగా అరుదుగా మాట్లాడుకున్న ఇద్దరు నేతలు అత్యంత సున్నితమైన అంశంపై ఒక ఉమ్మడి ప్రకటనను రూపొందించగలగడం ఈ సదస్సు దౌత్యపరమైన ప్రధానాంశంగా చెప్పుకోవాలి. అయితే కేవలం మాటలకే పరిమితం కాకుండా, వాస్తవాధీన రేఖ వద్ద శాంతి, ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వాలా, లేక అన్నిరంగాల్లో సంబంధాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రాధాన్యం ఇవ్వాలా అన్న విషయంలో ఇరుదేశాల మధ్య ప్రాథమిక భేదాభిప్రాయం ఇంకా పూర్తిగా తొలగిపోలేదు. దీనికి తోడు, స్థానిక కరెన్సీల్లో సరిహద్దు చెల్లింపులను ప్రోత్సహించే బ్రిక్స్ పే వ్యవస్థకు, న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా స్థానిక కరెన్సీ ఫైనాన్సింగ్‌కు మద్దతు ఇవ్వడం, ఐఎంఎఫ్ కోటా సంస్కరణలు, డబ్ల్యూటీఓ వివాద పరిష్కార యంత్రాంగాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్ వంటివి కూడా ఈ డిక్లరేషన్‌లో చోటుచేసుకున్నాయి. అయితే ఇవి తక్షణ ఫలితాలనివ్వక, దీర్ఘకాలిక ప్రక్రియలుగానే మిగిలిపోనున్నాయి.

అయితే ఈ సదస్సు విజయం వెనుక భారత్ ఇంకా పరిష్కరించుకోవాల్సిన కొన్ని కీలక సవాళ్లు మిగిలే ఉన్నాయి. భారత్ పురోగతి సాధించలేకపోయిన ముఖ్యమైన అంశం కూటమిలోని వివిధ సభ్యదేశాలతో వాణిజ్య లోటు. ఇది ఇప్పటికీ ప్రతికూల స్థితిలోనే ఉంది, ముఖ్యంగా చైనాతో వాణిజ్య అసమతుల్యత గణనీయంగా కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత సంక్లిష్టమైన తరుణంలో బ్రిక్స్‌కు ఆతిథ్యమివ్వడం కోసం భారత్ తన సొంత వాణిజ్య ప్రయోజనాలను కొంతమేర పక్కనబెట్టాల్సి వచ్చిందని కూడా చెప్పవచ్చు. దిగుమతి–ఎగుమతి లెక్కలను సమతుల్యం చేసుకోవడం ఒక సవాలుగా మిగిలింది. ద్వైపాక్షిక సమావేశాల్లో ఇచ్చిన హామీలను చేపట్టి, క్రమంగా దీన్ని పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. మరోవైపు, తదుపరి బ్రిక్స్ సదస్సుకు 2027లో చైనా ఆతిథ్యం ఇవ్వనుండటంతో, న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో పేర్కొన్న చెల్లింపుల మౌలిక వసతులు, ఐఎంఎఫ్ సంస్కరణలు, బ్రిక్స్ పే ఏకీకరణ వంటి అంశాలు ఏమేరకు ముందుకు సాగుతాయన్నది ఆసక్తికరంగా మారింది. ప్రధాని మోదీ పదేపదే నొక్కిచెప్పినట్టుగా, బ్రిక్స్ కేవలం రాజకీయ ప్రకటనలకే పరిమితం కాకుండా, నిర్దిష్ట ఫలితాలను అందించే వేదికగా మారాలంటే, సభ్యదేశాల మధ్య ఆచరణాత్మక సహకారం మరింత పెరగాల్సిన అవసరం ఉంది. వాస్తవం ఏమిటంటే, రోజురోజుకూ మరింత బహుళధ్రువంగా మారుతున్న ప్రపంచంలో భారత్ తన ప్రతిష్టను మరింత మెరుగుపరుచుకోగలిగింది, పోటీ ప్రయోజనాలున్న రష్యా, చైనా వంటి పెద్ద శక్తులతో పాటు పాశ్చాత్య దేశాలతో సన్నిహిత సంబంధాలున్న దేశాలను కూడా ఒకే వేదికపైకి తీసుకురాగల తన దౌత్యనీతి సామర్థ్యాన్ని నిరూపించుకుంది. అయితే సదస్సుల ఆర్భాటం, హడావిడి సద్దుమణిగిన తర్వాత, ఆర్థిక వ్యవస్థ బలం సామాన్య ప్రజల సంక్షేమంలో, ఎక్కువమందికి ఉద్యోగాల రూపంలో ప్రతిఫలించాలంటే దేశీయంగా ఇంకా ఎంతో చేయాల్సి ఉందన్నది కూడా గుర్తుంచుకోవాలి. ■



బాధ మనిషిని ప్రగతి పథంలోకి నడిపించవచ్చు, లేదా పతనానికి కూడా కారణం కావచ్చు. ఆ బాధను భరించి ముందుకు సాగాలా, లేక దానిలోనే కూరుకుపోవాలా అన్నది పూర్తిగా మన ఎంపికపైనే ఆధారపడి ఉంటుంది. మనసు గాయపడేది కొన్ని క్షణాల పాటే --- కానీ ఆ గాయాన్ని జీవితాంతం మోస్తూ బతకాలా, లేక దాన్ని ఒక పాఠంగా మలుచుకుని ముందుకెళ్లాలా అన్నది మాత్రం మన నిర్ణయమే. చివరిగా చిన్న మాట.. బాధను అదుపులో ఉంచుకున్నవాడే బతుకును జయిస్తాడు. ఇది అనుభవజ్ఞుల మాట.

-మహాదేవ

## వింతల్లో వింతలు

## సిగ్నల్ లైట్లే యుద్ధాస్త్రాలట!



సిగ్నల్ లైట్ ఎర్రబడితే ఆగాలి, పచ్చబడితే వెళ్లాలి, ఇదే మనకు తెలిసిన లాజిక్. కానీ ఇంగ్లండ్‌లోని డెవన్ కౌంటీలో మాత్రం కొందరికి సిగ్నల్ లైట్లే శత్రువులయ్యాయి! తమను తాము 'బ్లేడ్ రన్నర్స్' అని పిలుచుకునే ఒక వింత ముఠా, ఆధునిక ట్రాఫిక్ సిగ్నళ్లు నిజానికి రహస్య "ఎలక్ట్రానిక్ అసాల్ట్ వెపన్స్" అని నమ్ముతోంది. ఇవి గుండెపోటు, బ్రెయిన్ క్యాన్సర్, ఆకస్మిక మరణంలాంటివి కలిగిస్తాయని వారి ఫిర్యాదు! ఇల్‌ఫ్రకాంబ్ పట్టణంలో 60, 70 ఏళ్ల వయసున్న ఇద్దరు పెద్దమనుషులు నేరుగా సిగ్నల్ స్తంభంఎక్కి, సెన్సార్ వైర్లను కత్తిరించేశారు. అదృష్టవశాత్తూ సూపర్ హీరో యాక్షన్ కాకుండా, సీసీటీవీలో బంధీ అయ్యారు! ఈ వీడియో వైరల్ కాగానే పోలీసులు వీరిని అరెస్ట్ చేసి, వేల పౌండ్ల నష్టానికి కేసు పెట్టారు. అయినా బెయిల్ మీద బయటకొచ్చిన బ్లేడ్ రన్నర్స్, "మేం 'హోక్' కాదు, పూర్తిగా 'అవేక్!'" అంటూ సవాలు విసురుతున్నారు. మొత్తానికి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన సిగ్నల్ లైట్లే ఇప్పుడు "అనుమానిత నేరస్థులు" అయిపోయాయి!

# సచిన్ టెండూల్కర్ ప్రపంచ రికార్డును బ్రేక్ చేసిన జింబాబ్వే ఆటగాడు

- సచిన్ సుదీర్ఘ వన్డే కెరీర్ రికార్డును బద్దలు కొట్టిన బ్రెండన్ టేలర్
- ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో బరిలోకి దిగి ఈ ఘనత
- 22 ఏళ్ల 146 రోజుల కెరీర్‌తో ప్రపంచంలోనే తొలి ఆటగాడిగా గుర్తింపు
- 2027 ప్రపంచకప్ లక్ష్యంగా మళ్లీ జాతీయ జట్టుకు ఆడుతున్న టేలర్



**హైదరాబాద్ పెన్ పవర్:** జింబాబ్వే వెటరన్ వికెట్ కీపర్ బ్యాటర్ బ్రెండన్ టేలర్ అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న సుదీర్ఘ వన్డే కెరీర్ రికార్డును టేలర్ బద్దలు కొట్టాడు. నేడు హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో బరిలోకి దిగడం ద్వారా ఈ ఘనత సాధించాడు. తద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో తన పునరాగమనాన్ని చిరస్మరణీయం చేసుకున్నాడు.2004లో వన్డే అరంగేట్రం చేసిన బ్రెండన్ టేలర్, తన కెరీర్‌ను 22 ఏళ్ల 146 రోజులకు విస్తరించాడు. దీంతో ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘకాలం వన్డేలు ఆడిన ఆటగాడిగా కొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ (22 ఏళ్ల 91 రోజులు) పేరిట ఉండేది. టేలర్ కెరీర్ ఎన్నో ఎత్తుపల్లాలతో నిండి ఉంది. జింబాబ్వే తరపున అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా (6,704) కొనసాగుతున్న టేలర్, 2015 ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఇంగ్లండ్‌లో కోల్‌పాక్ ఒప్పందంపై ఆడాడు. రెండేళ్ల తర్వాత మళ్లీ జాతీయ జట్టులోకి తిరిగి వచ్చినా, 2021లో మరోసారి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఆ తర్వాత 2019లో కొందరు బుకీలు తనకు కొకైన్ ఇచ్చి ద

బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నించారని, ఆ విషయాన్ని ఐసీసీకి చెప్పడంలో ఆలస్యం చేసినందుకు మూడున్నరేళ్ల నిషేధానికి గురయ్యానని వెల్లడించి సంచలనం సృష్టించాడు.ఈ నిషేధం తర్వాత కోచింగ్‌పై దృష్టి పెట్టాలనుకున్న టేలర్‌ను జింబాబ్వే క్రికెట్ ఎండీ గివ్‌మోర్ మకోనీ ఒప్పించాడు. 2027 ప్రపంచకప్‌ను లక్ష్యంగా చేసుకుని తిరిగి జట్టులోకి రావాలని ప్రోత్సహించాడు. అతని మాటలతో స్ఫూర్తి పొందిన టేలర్, గతేడాది తిరిగి జాతీయ జట్టులోకి వచ్చి ఇప్పుడు సచిన్ రికార్డును బద్దలు కొట్టి తన పేరును క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు.

# ఐసీసీ ర్యాంకింగ్స్ లో చరిత్ర సృష్టించిన శ్రీచరణి.. 800 పాయింట్లను టచ్ చేసిన తొలి భారత బౌలర్

- ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో చరిత్ర సృష్టించిన తెలుగు స్పిన్నర్ శ్రీచరణి
- 800 రేటింగ్ పాయింట్లు దాటిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా రికార్డు
- మిథాలీ రాజ్ పేరిట ఉన్న 780 పాయింట్ల రికార్డును అధిగమించిన చరణి
- బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి దూసుకెళ్లిన దీప్తి శర్మ
- బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానానికి చేరిన షఫాలీ వర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మహిళా క్రికెట్‌లో యువ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీచరణి సరికొత్త చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో 800 రేటింగ్ పాయింట్ల మైలురాయిని దాటిన తొలి భారత బౌలర్‌గా ఈ తెలుగమ్మాయి అరుదైన ఘనతను అందుకుంది. మంగళవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో ఆమె 804 పాయింట్లతో అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. ఇప్పటివరకు ఏ భారత మహిళా క్రికెటర్ (బ్యాటింగ్ లేదా బౌలింగ్) కూడా ఈ ఘనతను సాధించలేదు. 2011లో భారత దిగ్గజ క్రికెటర్ మిథాలీ రాజ్ నెలకొల్పిన 780 పాయింట్ల అత్యుత్తమ రేటింగ్‌ను శ్రీచరణి ఇప్పుడు అధిగమించింది.ఇటీవల ముగిసిన ఆసియా కప్ 2026 ఫైనల్‌లో శ్రీలంకపై శ్రీచరణి అద్భుత ప్రదర్శన కనబరిచిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో కేవలం 20 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. టోర్నీ మొత్తం మీద 12 వికెట్లతో సత్తా చాటింది. ఈ ప్రదర్శనతో ఆమె రేటింగ్ పాయింట్లు భారీగా పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా మహిళల టీ20 క్రికెట్‌లో 800 పాయింట్ల మార్క్ దాటిన మూడో బౌలర్‌గా ఆమె నిలిచింది. గతంలో ఇంగ్లండ్‌కు చెందిన సోఫీ ఎక్లెస్టోన్ (802), ఆస్ట్రేలియా పేసర్ మేగన్ షట్ (806) మాత్రమే ఈ ఘనత సాధించారు. ప్రస్తుతం మేగన్ షట్ పేరిట ఉన్న ఆల్–టైమ్ రికార్డుకు శ్రీచరణి కేవలం రెండు పాయింట్ల దూరంలో ఉంది. అంతేకాకుండా, ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక టీ20 వికెట్లు తీసిన భారత బౌలర్‌గా పూనమ్ యాదవ్ రికార్డును కూడా చరణి ఈ ఏడాది అధిగమించడం విశేషం.మరోవైపు, భారత ఆల్‌రౌండర్ దీప్తి శర్మ కూడా ర్యాంకింగ్స్‌లో సత్తా చాటింది. ఆసియా కప్‌లో 14 వికెట్లతో టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచిన దీప్తి, ఫైనల్‌లో 19 పరుగులకు 3 వికెట్లు తీసింది. ఈ ప్రదర్శనతో ఆమె నాలుగు స్థానాలు ఎగబాకి 729 పాయింట్లతో బౌలర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది.భారత్ రికార్డు స్థాయిలో ఎనిమిదోసారి ఆసియా కప్ గెలవడంతో ఇతర క్రీడాకారిణుల ర్యాంకులు కూడా మెరుగయ్యాయి. ఫైనల్‌లో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ (68) ఆడిన ఓపెనర్ షఫాలీ వర్మ, బ్యాటర్ల జాబితాలో ఒక స్థానం మెరుగుపరుచుకుని ఆరో ర్యాంకుకు చేరుకుంది. ఆల్‌రౌండర్ల జాబితాలోనూ ఐదు స్థానాలు ఎగబాకి 15వ స్థానంలో నిలిచింది.

# చెన్నై సూపర్ కింగ్స్ లో ధోనీ కొత్త అవతారం.. ఆటగాడిగా కాదు, కోచ్‌గా ఎంట్రీ? మాజీ సెలెక్టర్ బిగ్ కామెంట్స్!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన చెన్నై సూపర్ కింగ్స్ (జుూఖ) హెడ్ కోచ్ పదవి నుంచి స్టీఫెన్ ఫ్లెమింగ్ తప్పుకున్న తర్వాత, తదుపరి కోచ్ ఎవరనే దానిపై ఊహాగానాలు తారస్థాయికి చేరాయి. ఐదుసార్లు ఐపీఎల్ విజేతగా నిలిచిన సీఎస్‌కే కోచ్ రేసులో మాజీ క్రికెటర్ హేమాంగ్ బదానీ పేరు ప్రముఖంగా వినిపిస్తుండగా, భారత మాజీ చీఫ్ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. సీఎస్‌కే లాంటి దిగ్గజ ఫ్రాంచైజీకి బదానీ కోచ్‌గా వ్యవహరించే అర్హత లేదని తెగేసి చెప్పాడు.

**ధోనీ ఉన్న చోట వేరే కోచ్ దేనికి:**

తన యూట్యూబ్ ఛానెల్‌లో శ్రీకాంత్ మాట్లాడుతూ.. హేమాంగ్ బదానీ సీఎస్‌కే హెడ్ కోచ్ అవ్వడానికి ఏమాత్రం వీల్లేదు. ఢిల్లీ క్యాపిటల్స్ (ణజ)లో అతను సాధించింది ఏమీ లేదు.. అతని కోసం సీఎస్‌కే ఎందుకు ఎగబడాలో నాకైతే అర్థం కావడం లేదు.. అసలు ఎంఎస్ ధోనీ జట్టులో ఉన్నప్పుడు వేరే కోచ్ అవసరం ఏముంది? ధోనీ ఒక్కడే హెడ్ కోచ్ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించగలడు అని సంచలన వ్యాఖ్యలు చేశాడు.

**ఇండియన్ కోచ్ కావాలంటే పండిత్ బెస్ట్:**

ఒకవేళ మహేంద్ర సింగ్ ధోనీ కచ్చితంగా భారతీయ కోచ్‌నే కోరుకుంటే, కేకేఆర్ మాజీ కోచ్ చంద్రకాంత్ పండిత్‌ను ఎంపిక చేసుకోవాలని శ్రీకాంత్ సూచించాడు. రంజీ, ఐపీఎల్ స్థాయిలో ట్రోఫీలు గెలిచిన అపార అనుభవం పండిత్‌కు ఉందన్నాడు. అంతర్జాతీయ స్థాయిలో గొప్ప ప్లేయర్ అయినవారికి లేదా డొమెస్టిక్, ఐపీఎల్‌లో అద్భుత రికార్డు ఉన్న కోచ్‌లకే సీఎస్‌కే బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేశాడు.

**తొందరపాటు వద్దు.. డిసెంబర్‌లో ఆక్షన్:**

డిసెంబర్‌లో మాత్రమే ఐపీఎల్ ఆక్షన్ జరగనుంది, కాబట్టి కొత్త కోచ్ ఎంపిక విషయంలో చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్ తొందరపడాల్సిన అవసరం లేదని మాజీ చీఫ్ సెలెక్టర్ శ్రీకాంత్ సలహా ఇచ్చాడు. ప్రశాంతంగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించాడు. మరోవైపు డీసీ యాజమాన్యం జెఎస్‌డబ్ల్యూ హస్తగతమవుతుండటంతో సౌరవ్ గంగూలీ హెడ్ కోచ్‌గా, యువరాజ్ సింగ్ అసిస్టెంట్ కోచ్‌గా డీసీ బాధ్యతలు స్వీకరించడం దాదాపు ఖాయమైంది.

# పరిశ్రమను వెంటాడుతున్న పార్ట్-2 ఫ్లాప్ సెంటిమెంట్!

ప్రస్తుతం తమిళ సినీ పరిశ్రమను విచిత్రమైన భయం వెంటాడుతోంది. ఒకప్పుడు బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన బ్లాక్‌బస్టర్ సినిమాలకు సీక్వెల్స్ (పార్ట్–2) తెరకెక్కించడం అక్కడ ఓ ట్రెండ్‌గా మారినా? ఆ సీక్వెల్స్ సాధిస్తున్న ఫలితాలు మాత్రం మేకర్స్‌ను భయాందోళనకు గురిచేస్తున్నాయి. భారీ అంచనాల మధ్య వచ్చిన పార్ట్2 చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద దారుణంగా బోల్తా పడటంతో పరిశ్రమలో సీక్వెల్స్ ఫ్లాప్ సెంటిమెంట్ ఓ పెద్ద గండంలా తయారైంది.గతంలో వచ్చిన చిత్రాల ఘనవిజయాన్ని ఆధారంగా చేసుకుని తీసిన అనేక పార్ట్–2 సినిమాలు ప్రేక్షకులను తీవ్రంగా నిరాశపరిచాయి. శంకర్–కమల్ హాసన్ కాంబినేషన్‌లో ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత వచ్చిన –ఇండియన్ 2– బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. పి. వాసు–రాఘవ లారెన్స్ కాంబినేషన్ లో రిలీజ్ అయిన –చంద్రముఖి 2–, విక్రమ్ –సామి 2–, విశాల్ –పందెంకోడి 2– వంటి చిత్రాల ఫలితాలు తారుమారయ్యాయి. తాజాగా రిలీజ్ అయిన సర్దార్ 2 కూడా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. మొదటి భాగాలు సాధించిన విజయంలో సగం కూడా సాధించలేక డిజాస్టర్లుగా





ముగిసాయి.సీక్వెల్స్ వరుసగా పరాజయం పాలవ్వడానికి ప్రధాన కారణం మొదటి భాగం పెంచిన అంచనాలే అని విశ్లేషకులు భావిస్తున్నారు. మొదటి భాగంలో ఉన్న కథా బలం, భావోద్వేగాలు , వినోదం సీక్వెల్స్‌లో లోపించడమే ఫ్లాప్‌లకు కారణం. కేవలం బ్రాండ్ నేమ్‌ను, క్రేజ్‌ను మాత్రమే నమ్ముకుని స్క్రిప్ట్‌పై సరైన శ్రద్ధ పెట్టకపోవడం వల్ల ప్రేక్షకులు ఈ చిత్రాలను నిర్దాక్షిణ్యంగా తిరస్కారించనే మాట బలంగా వినిపిస్తోంది. దీంతో నిర్మాతలు వందల కోట్ల నష్టపోయారు .ఈ ప్రతికూల పరిస్థితులు పార్ట్–2 ఫ్లాప్ సెంటిమెంట్ నడుమ తాజాగా కోలీవుడ్ అభిమానుల ఆశలన్నీ రాబోయే కొన్ని క్రేజీ సీక్వెల్స్‌పైనే నెలకొన్నాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ – నెల్సన్ దిలీప్‌కుమార్ కలయికలో తెరకెక్కుతోన్న –జైలర్ 2–, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో కార్తి హీరోగా తెరకెక్కనున్న –ఖైదీ 2–, లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ (రాజఖ)లో భాగంగా రానున్న కమల్ హాసన్ –విక్రమ్ 2– చిత్రాలపై భారీ అంచనాలున్నాయి.ఈ చిత్రాలు ఆ దర్శక, హీరోల ప్రతిష్టకే కాకుండా కోలీవుడ్‌లో సీక్వెల్స్‌పై పోయిన నమ్మకాన్ని పునరుద్ధరించడానికి కీలకంగా మారాయి. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ వంటి ప్రతిభావంతులైన దర్శకులు తెరకెక్కించే –ఖైదీ 2–, –విక్రమ్ 2– చిత్రాలు కంటెంట్ పరంగా పక్కాగా ఉంటాయని.. బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తాయని సినీ ప్రియులు బలంగా నమ్ముతున్నారు.ఏదేమైనా సీక్వెల్ తీయడం అనేది కత్తిమీద సాము లాంటిదని తమిళ పరిశ్రమ మరోసారి గ్రహించింది. ఈ ఫ్లాప్ సెంటిమెంట్‌ను చెరిపివేసి రాబోయే చిత్రాలు కోలీవుడ్ బాక్సాఫీస్‌కు మళ్లీ పూర్వ వైభవాన్ని తెచ్చిపెడతాయా? లేదా? అన్నది చూడాలి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965